# మన తొలివెలుగు

RNI: TGBIL/26/A2289

తెలుగు దినపత్రిక

www.manatolivelugu.in

CEO & Chief Editor : Vanga Nagaraj Reddy (Raju)

హైదరాబాద్ | శనివారం 6 జూన్ 2026 | సంపుటి : 1 | సంచిక : 6 | పేజీలు : 8 | వెల : 2/-


## భారత్‌లో కొత్త టాక్సీ సర్వీస్ - ప్రత్యేకతలివే!

వియత్నాంకు చెందిన మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్.. గ్రీన్ ఎస్ఎమ్, భారతదేశంలో గ్రీన్ ఎస్ఎమ్ లిమో టాక్సీ సర్వీస్‌ను అధికారికంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సర్వీస్ కేవలం ఢిల్లీలో మాత్రమే అందుబాటులో ఉంది. తరువాత దశలవారీగా దేశం మొత్తం విస్తరించనుంది. గ్రీన్ ఎస్ఎమ్ కంపెనీ తన సేవలను వియత్నాం దేశంలో మాత్రమే కాకుండా.. లావోస్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాలలో కూడా విస్తరించింది. ఇప్పుడు భారతదేశంలో అడుగుపెట్టింది. సురక్షితమైన, నమ్మకమైన, అధిక నాణ్యత గల మొబిలిటీ ఎంపికను అందించడంతో పాటు.. డ్రైవర్లకు స్థానిక ఉపాధి అవకాశాలను కూడా కల్పించడమే తమ లక్ష్యమని కంపెనీ చెబుతోంది. గ్రీన్ ఎస్ఎమ్ లిమో అనేది.. ప్రయాణీకుల రవాణా కోసం అభివృద్ధి చేసిన ఏడు సీట్ల ఎలక్ట్రిక్ కారు. ఈ కార్లలో ప్రయాణికుల కోసం త్రాగునీరు, వెట్ టిష్యూలు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం సంస్థ.. తమ వాహనాలలో 'సెక్యూర్-టు-సేఫ్' భద్రతా వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించింది.

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

- రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది
- గత 12 ఏళ్లుగా కాంగ్రెస్ గందరగోళాన్ని సృష్టిస్తూ అవకాశాలకై ప్రయత్నిస్తోంది
- కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారు
- కాంగ్రెస్ ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారు
- కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు





## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

- దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, సరిహద్దుల భద్రతను కట్టుదిట్టం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

## లాసెట్‌లో మావోయిస్టు మాజీ అగ్రనేత సత్తా



- 349వ ర్యాంకు సాధించిన దేవ్‌జీ
- ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్ష రాసిన మావోయిస్టు మాజీ అగ్రనేత
- గురువారం విడుదలైన లాసెట్ ఫలితాల్లో సత్తా
- 57 మార్కులు సాధించి 349వ ర్యాంకు కైవసం చేసుకున్న తిప్పిరి తిరుపతి



## గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

- పాకిస్థాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్
- గిల్గిత్-బాల్టిస్థాన్ ప్రాంతం మాదే, వెంటనే ఖాళీ చేయండి
- పాక్ ఎన్నికల ప్రణాళికపై భారత్ ఆగ్రహం

## ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా
# పూర్తిచేస్తాం



- బీఆర్ఎస్ 10 ఏళ్లు, నా 30 నెలల పాలనపై చర్చకు సిద్ధమా?
- కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి సవాల్
- కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు
- పాలమూరు గడ్డపై భవిష్యత్‌లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని శపథం
- కేసీఆర్ పదేళ్ల పాలనపై చర్చకు రావాలని సవాల్

హైదరాబాద్

పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ జెండా ఎగురనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి శపథం చేశారు. గద్దెలు దిగాలి, దిమ్మెలు కూలాలి అని అన్నారు. పాలమూరు గడ్డపై భవిష్యత్?లో ఒక్కరిని కూడా గెలవనివ్వమని అన్నారు. 30 నెలల కాంగ్రెస్ పాలన చెబితే రామాయణం, రాస్తే భారతం అవుతందన్నారు. కేసీఆర్ పదేళ్లపాలన, తన 30 నెలల పాలనపై చర్చించేందుకు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. పాలనపై చర్చలో తాను ఓడితే క్షమామణ చెబుతానని రేవంత్ రెడ్డి అన్నారు. జడ్చర్ల సమీపంలోని గంగాపూర్ వద్ద బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. గోదావరి జలాల్లో జరిగిన అన్యాయంపై మహారాష్ట్ర సీఎంను అడుగుతామని, అవసరమైతే కడుగుతామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎలాగైనా తుమ్మడిహట్టి వద్ద గోదావరిపై ప్రాణహిత– చేవెళ్ల కడతామన్నారు. గోదావరి

- మిగతా 3లో



## రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు
# భారీ వర్షాలు

- పలు జిల్లాలకు హెచ్చరికలు జారీ
- తెలంగాణ వ్యాప్తంగా మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వానలు
- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం
- వెల్లడించిన హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్

రాష్ట్రంలో మూడు రోజుల పాటు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఇవాళ రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, నాగర్ కర్నూల్,

- మిగతా 3లో



## భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి

- 5గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ల అభివృద్ధి
- డేటా సెంటర్ దిగ్గజం ఎయిర్‌ట్రంక్ భారీ ప్లాన్
- ఇండియాలో రూ.3లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి సిద్ధం

# కర్రెగుట్టల్లో ప్రగతి 'పథాలు'


- చివరి దశకు చేరుకుంటున్న రహదారి నిర్మాణాలు
- అభయారణ్యంలో అభివృద్ధి పనులు వేగవంతం
- 28 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం పూర్తి
- ఎకో టూరిజంగానూ రూపొందించేందుకు ఏర్పాట్లు
- ఛత్తీస్‌గఢ్ నుంచీ 10 కిలోమీటర్ల రహదారి పనులతో రాకపోకలకు మార్గం సుగమం
- కర్రెగుట్టల్లో అభివృద్ధి పనులు



హైదరాబాద్

కర్రెగుట్టల పేరు వినగానే మావోయిస్టులకు కంచుకోట, దట్టమైన అటవీ ప్రాంతంగానే మదిలో మెదులుతుంది! తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ ఇరు రాష్ట్రాల్లో ఈ దండకారణ్యం విస్తరించి ఉంది. సెలయేళ్లు, వాగులు, గుహలు, కొండలకు నిలయమైన ఈ ప్రదేశం ఎన్నో ఏళ్లుగా మావోయిస్టులకు పెట్టనికోటగా వర్ధిల్లింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కగార్ చేపట్టడం ద్వారా

- మిగతా 3లో



## పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం

- వన్యప్రాణుల కోసం సేఫ్ టన్నెల్స్
- గ్రీన్ హైవేల దిశగా ఎన్‌హెచ్ఏఐ అడుగులు
- థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌తో రహదారుల నిర్మాణం
- వర్షపు నీటి సేకరణకు 13 సరోవరాలు
- శబ్ద కాలుష్యం నుంచి రక్షణ కోసం శబ్ద నిరోధకాల ఏర్పాట్లు

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు



- తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు
- విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది
- కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి.
- రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా చాటాయి
- రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు

హైదరాబాద్

రాష్ట్ర విభజన జరిగి పుష్కరకాలం అవుతోంది. 2014 జూన్ 2న రాష్ట్ర విభజన అధికారికంగా జరిగింది. తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ విడిపోతుందని ఎవరు ఊహించలేదు. విడిపోతే రెండు రాష్ట్రాలు ఇబ్బందులు పడతాయి అన్న భావన ఎక్కువగా ఉండేది. కానీ 12 సంవత్సరాల తరువాత వెనక్కి తీసుకుంటే రెండు రాష్ట్రాలు అభివృద్ధి సాధించాయి. ఉమ్మడి రాష్ట్రపరంగా దక్షిణాది రాష్ట్రాల్లో వెనుకబాటు కనిపించినా.. రాష్ట్ర విభజన తరువాత తెలుగు రాష్ట్రాలు సత్తా

- మిగతా 3లో

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి

ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఆత్మనిర్భర్ భారత్ ప్రచారాన్ని ఎద్దేవా చేసే నిరాశావాదులు గతంలో దేశాన్ని ఇతరులపై ఆధారపడేలా చేశారని మండిపడ్డారు. అలాగే, రాజకీయ లబ్ధి కోసం దేశాన్ని అస్థిరపరిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గత 12 ఏళ్లుగా కాంగ్రెస్? గందరగోళం, అనిశ్చితిని సృష్టిస్తూ అవకాశాల కోసం ప్రయత్నిస్తోందని, కానీ దేశ ప్రజలు దానికి పదేపదే తగిన జవాబు ఇచ్చారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్? ప్రభుత్వాల దుష్పరిపాలనతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. శుక్రవారం గుజరాత్?లోని సూరత్?లో? పర్యటించిన మోదీ పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఈ మేరకు మాట్లాడారు. "ఇటీవల హిమాచల్‌లో కూడా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఆ పార్టీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. హిమాచల్?లో కాంగ్రెస్ దుష్పరిపాలనను ప్రజలు తిరస్కరించారు. అంతకుముందు, హరియాణాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. అలాగే పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశాన్ని పంపారు. అరాచకం మధ్య అవకాశాల కోసం వెతికే కాంగ్రెస్ రాజకీయాలు ఇక సాగవు." అలాగే కర్ణాటకలోని రాజకీయ పరిస్థితులపై ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో కాంగ్రెస్? ప్రభుత్వం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, అందుకే ఆ పార్టీ అక్కడ తమ ముఖ్యమంత్రిని మార్చాల్సి వచ్చిందని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం దేశాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ పనిచేస్తోందని మోదీ అన్నారు. అందుకే దేశ ప్రజలు బీజేపీపై, దాని అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసం ఉంచుతూ, పదేపదే బీజేపీని గెలిపిస్తున్నారని పేర్కొన్నారు. "నేను ఇటీవల ఐదు దేశాల్లో పర్యటించాను. అక్కడ కూడా చర్చంతా బంగాల్ గురించే. బంగాల్, అసోం, పుదుచ్చేరిల్లో జరిగిన ఎన్నికల్లో బీజేపీ, ఎన్?డీఏలు భారీ మెజారిటీని సాధించాయి. ప్రజల మా ప్రభుత్వంపై నమ్మకం ఉంచి మమ్మల్ని గెలిపించారు" అని మోదీ పేర్కొన్నారు.



**ప్రపంచం సవాళ్లను భారత్ దీటుగా ఎదుర్కొంది!**

మరోవైపు, పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల ప్రపంచ దేశాలు ఎదుర్కొంటున్న సంక్షోభం గురించి ప్రధాని మోదీ ప్రస్తావించారు. అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా వ్యవస్థకు ఇంధన స్వయం సమృద్ధి ఎంత కీలకమో ప్రస్తుత ప్రపంచ సంక్షోభం చూపిస్తోందని మోదీ అన్నారు. అయితే, 2014 నుంచి దేశం తన సామర్థ్యాన్ని ఎలా పెంచుకుందో వివరించారు.

"ప్రపంచం సవాళ్ల దశ గుండా వెళుతోంది. ఈ దశాబ్దం ప్రపంచానికి విపత్తుల దశాబ్దంగా మారుతోందని నేను కొంతకాలం క్రితం చెప్పాను. మొదట, కోవిడ్ వల్ల భారీ సంక్షోభం ఏర్పడింది. ఆ తర్వాత పలుచోట్ల యుద్ధాలు చెలరేగాయి, తీవ్రమైన ఇంధన సంక్షోభం యావత్ ప్రపంచాన్ని అస్తవ్యస్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. గ్యాస్ సరఫరా గొలుసులు కుప్పకూలుతున్నాయి. అయితే, ఈ ప్రపంచవ్యాప్త ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ, భారత్? స్థిరంగా, బలంగా నిల్చుంది. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి చమురు, గ్యాస్ సరఫరాలను సమకూర్చుకున్నాం. మరోవైపు పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను చారిత్రాత్మక స్థాయికి పెంచాం. ఈ నిలకడకు దేశ ప్రజల సమష్టి సంకల్పమే కారణం. ప్రతికూలతను ఎదుర్కోవడం దేశం ఎప్పుడో అధిగమించింది. ఇక్కడి పౌరులు కలలు, సంకల్పంతో నిండి ఉన్నారు. అయితే, వారి సంకల్పాన్ని వాస్తవంగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దేశం సమష్టి సంకల్పం దృఢంగా ఉన్నప్పుడే అది ఏ లక్ష్యాన్నైనా సాధించగలదు" అని మోదీ స్పష్టం చేశారు.

# గిల్గిత్-బాల్టిస్థాన్ ఎన్నికలపై భారత్ తీవ్ర ఆగ్రహం

గిల్గిత్-బాల్టిస్థాన్ అసెంబ్లీకి సాధారణ ఎన్నికలు నిర్వహించాలని పాక్ నిర్ణయించడంపై భారత్? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అది భారతదేశ భూభాగమని, దానిని పాక్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిందని పేర్కొంది. పాక్ చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలు, రాజకీయ అణచివేత, ఆర్థిక దోపిడీ, స్వేచ్ఛను హరించడం లాంటివి ఆ దేశ అంతర్లీన ప్రాథమిక సమస్యలను దాచలేవని భారత్ తేల్చిచెప్పింది.

"పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా, బలవంతంగా ఆక్రమించిన భారత భూభాగమైన గిల్గిత్-బాల్టిస్థాన్‌లో జూన్ 7న సాధారణ ఎన్నికలు నిర్వహించాలని తలపెట్టింది. దీనిపై భారత ప్రభుత్వం పాకిస్థాన్?కు తీవ్ర నిరసన వ్యక్తం చేసింది."

"1947లో జమ్మూకశ్మీర్ భారతదేశంలో పూర్తిగా, చట్టబద్ధంగా విలీనం అయ్యింది. దీనితో గిల్గిత్-బాల్టిస్థాన్‌తో సహా జమ్మూకశ్మీర్, లద్ధాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలన్నీ భారతదేశంలో అంతర్భాగం అయ్యాయి. ఇవి భారత్‌తో విడదీయలేని భాగాలు" అని ఎంఈఏ పునరుద్ఘాటించింది. పాకిస్థాన్ చట్టవిరుద్ధ ఆక్రమణలో ఉన్న ప్రాంతాల్లో భౌతిక మార్పులు తీసుకురావడానికి చేసే ప్రయత్నాలు అన్నింటినీ భారత్? వ్యతిరేకిస్తుందని స్పష్టం చేసింది. కనుక పాకిస్థాన్ ఆ ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది.

**అది సరైన నిర్ణయమే!**

సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని



భారత్ మరోసారి సమర్థించుకుంది. పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం ఆపే వరకు ఈ ఒప్పందం సస్పెన్షన్?లోనే ఉంటుందని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్? మీడియా బ్రీఫింగ్?లో తెలిపారు. 2025 ఏప్రిల్?లో జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత 1960లో చేసుకున్న సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేశామని, ఇది ఇకపైనా కొనసాగుతుందని అన్నారు.

'26 మంది భారత పౌరుల ప్రాణాలు తీసినందుకు నిరసనగా, ఉగ్రవాద మౌలిక స్థావరాలను లక్ష్యంగా చేసుకొని 2025 మే నెలలో భారత్? ఆపరేషన్? సిందూర్? పేరిట సైనిక చర్య ప్రారంభించింది. ఈ నేపథ్యంలోనే సింధు జలాల ఒప్పందాన్ని హోల్డ్?లో పెట్టాలనే నిర్ణయాన్ని భారత్ తీసుకుంది. సరిహద్దులో ఉగ్రవాద కార్యకలాపాలకు పాక్? ఇస్తున్న మద్దతును పూర్తిగా నిలిపివేసేవరకు ఈ ఒప్పందం పునరుద్ధరణ చేయమని' ఆయన నొక్కి చెప్పారు. ఇక చీనాబ్?, బియాస్ నదులపై భారత్ నిర్మిస్తున్న జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాక్ ఇటీవల చేసిన విమర్శలను రణధీర్ జైస్వాల్ తోసిపుచ్చారు. తుర్కియే విదేశాంగ మంత్రి చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, భారత్? అంతర్జాతీయ సంబంధాలు, చర్చలు దాని సొంత విదేశాంగ విధాన ప్రయోజనాల ఆధారంగా కొనసాగుతాయని జైస్వాల్? స్పష్టం చేశారు. ఇతర దేశాలు పాకిస్థాన్?తో సంబంధాలు కొనసాగించడంపై వస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ, భారతదేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి అత్యంత ప్రధానమైనది అని ఆయన అన్నారు. కాగా, సింధు జలాల ఒప్పందం నిలిపివేత ప్రత్యక్ష ప్రభావం జమ్మూకశ్మీర్?లోని రాంబన్ జిల్లాలో ఉన్న బగ్లిహార్ డ్యామ్? వద్ద స్పష్టంగా కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేసి ఏడాదికిపైగా గడుస్తున్నా, ఈ డ్యామ్ గేట్లు ఇంకా మూసే ఉన్నాయి. ఈ ప్రాంతంలో భారత్? నీటి నిర్వహణ, జలవిద్యుత్? వ్యూహంలో వచ్చిన మార్పులను ఇది ఎత్తి చూపుతోంది. కాగా ఈ ఒప్పందంపై జరుగుతున్న చట్టపరమైన వివాదాలను కూడా విదేశాంగ శాఖ ప్రస్తావించింది. మాగ్జిమమ్? పాండేజ్?, ఒప్పంద విరమణపై కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్? 2026 మే 15న ఇచ్చిన తీర్పును భారత్? తిరస్కరించింది. తాము ఆ కోర్టును ఎప్పుడూ గుర్తించలేదని, దాని విధానాలు, నిర్ణయాలు ఏవీ చెల్లవని తేల్చిచెప్పింది. ఈ విధంగా భారత్? తన కఠినమైన దౌత్య, వ్యూహాత్మక వైఖరిని స్పష్టం చేస్తోంది.

# భారత్‌లో రూ.3 లక్షల కోట్ల భారీ పెట్టుబడి


ప్రముఖ టెక్నాలజీ కంపెనీ 'ఎయిర్‌ట్రంక్' భారతదేశంలో భారీ పెట్టుబడులు పెట్టడానికి సిద్ధమైందని ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం తెలిపారు. ఎయిర్‌ట్రంక్ వ్యవస్థాపకుడు, సీఈఓ రాబిన్? ఖుదాతో సమావేశమైన తర్వాత మోదీ ఈ విషయాన్ని వెల్లడించారు. భారత్‌లో 5 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్లను అభివృద్ధి చేసే వ్యూహాన్ని, పెట్టుబడి ప్రణాళికలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు.

"భారతదేశ డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి అద్భుతమైన వేగంతో దూసుకుపోతోంది. ఎయిర్‌ట్రంక్ సంస్థ మన దేశంలో దాదాపు 30 బిలియన్ డాలర్లు (రూ.3 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా 5 గిగా వాట్ల సామర్థ్యం కలిగిన డేటా సెంటర్?ను అభివృద్ధి చేయనుంది. భారత్ డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో పెట్టిన అతిపెద్ద పెట్టుబడుల్లో ఇది ఒకటి."

ఇలాంటి పెట్టుబడులు క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాల్లో ప్రపంచ కేంద్రంగా భారత్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తాయని మోదీ అభిప్రాయపడ్డారు. అదే సమయంలో ఇవి పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు సృష్టిస్తాయని, సప్లై చైన్‌కు మద్దతునిస్తాయని, ఆవిష్కరణల ఆధారిత వృద్ధిని వేగవంతం చేస్తాయని ఆయన పేర్కొన్నారు. అంతేకాదు, దీని ద్వారా ప్రపంచ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తు ఎక్కువగా భారత్‌లోనే రూపుదిద్దుకుంటోందనే విషయం అవుతోందని అన్నారు.

**హైస్కేల్ డేటా సెంటర్**

ఎయిర్‌ట్రంక్ అనేది ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో క్లౌడ్, కంటెంట్, పెద్ద ఎంటర్‌ప్రైజ్ కస్టమర్ల కోసం ప్లాట్‌ఫారమ్‌లు సృష్టించే ఒక హైపర్‌స్కేల్ డేటా సెంటర్. ఈ సంస్థ సీఈఓ రాబిన్ ఖుదా మాట్లాడుతూ, 'భారత డిజిటల్ ఆర్థిక వ్యవస్థపై ప్రధాని మోదీకి ఉన్న దూరదృష్టి, సాంకేతిక పెట్టుబడులకు ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయమైన గమ్యస్థానాల్లో ఒకటిగా ఇండియాను నిలబెట్టింది' అని అన్నారు. "గ్లోబల్ ఏఐ పవర్?హౌస్?గా ఎదగడానికి అవసరమైన ఆశయం, పరిధి, ప్రతిభ భారత్?కు ఉన్నాయి. ఈ విజన్?కు మద్దతుగా నిలవడానికి ఎయిర్?ట్రంక్? ఎంతో ఉత్సాహంగా ఉంది" అని ఆయన అన్నారు.



**భారత్‌లో అతిపెద్ద పెట్టుబడిదారు!**

భారతదేశంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడిదారుల్లో ఒకటైన బ్లాక్?స్టోన్?, కెనడా పెన్షన్ ప్లాన్? ఇన్వెస్ట్?మెంట్? బోర్డుల మద్దతు ఎయిర్?ట్రంక్?కు ఉంది. ఎయిర్?ట్రంక్ తాజాగా ప్రకటించిన పెట్టుబడి, ప్రస్తుతం మన దేశం పరిశీలనలో ఉన్న అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాల కార్యక్రమాల్లో ఒకటిగా నిలిచింది. ఇది క్లౌడ్?, ఏఐ రంగాల్లో మరింత వృద్ధికి తోడ్పడుతుంది. "భారత్‌లో డిజిటల్ మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని మరింత వృద్ధి చేసేందుకు వీలుగా 2030 నాటికి రూ.3 లక్షల కోట్లు కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టాలని ఎయిర్?ట్రంక్ యోచిస్తోంది. ఎయిర్?ట్రంక్ ప్రపంచ వృద్ధి వ్యూహంలో దీన్ని ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తోంది. అంతేకాదు కంపెనీకి చెందిన అత్యంత ప్రధానమైన దీర్ఘకాలిక పెట్టుబడి మార్కెట్లలో ఒకటిగా భారత్?ను చూస్తోంది" అని ఎయిర్?ట్రంక్ తన ప్రకటనలో తెలిపింది. ఈ కంపెనీ అనేక రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రతిపాదిత అభివృద్ధి ప్రణాళికలను అమలు చేస్తుంది. అలాగే దేశీయంగా ఉపాధిని, టెక్నాలజీ ఎకో సిస్టమ్‌ను వృద్ధిని పెంపొందిస్తుంది.

ఈ ఏడాది ఏప్రిల్‌లో లూమినా క్లౌడ్ఇన్‌ఫ్రాను కొనుగోలు చేసి, ఎయిర్‌ట్రంక్ భారత్ మార్కెట్లోకి అడుగుపెట్టింది. దీని ద్వారా ముంబయి, చెన్నై, హైదరాబాద్‌ల్లో 600 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్‌లు, క్యాంపస్?లు అభివృద్ధి చేస్తుంది, నిర్వహిస్తుంది కూడా. కాగా, 2015లో స్థాపించబడిన ఎయిర్‌ట్రంక్, 2017లో ఆస్ట్రేలియాలోనే మొదటి, అతిపెద్ద హైపర్‌స్కేల్ డేటా సెంటర్?ను ఏర్పాటు చేసింది. ఆ తర్వాత వేగంగా విస్తరించడంపై దృష్టి సారించింది. ప్రస్తుతం ఆసియా-పసిఫిక్, పశ్చిమాసియా ప్రాంతంలో హైపర్‌స్కేల్ డేటా సెంటర్ ప్లాట్‌ఫారమ్‌లను విజయవంతంగా నిర్వహిస్తోంది.

## బంగాల్, బిహార్, త్రిపురల్లో జనాభా మార్పులను సహించబోం

బంగాల్, త్రిపుర, బిహార్‌లలో అక్రమ వలసల కారణంగా జరుగుతున్న జనాభా మార్పులను కేంద్ర ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లో సహించబోదని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల రక్షణలో ఉన్న లోపాలను అధిగమించడానికి, భద్రతను కట్టుదిట్టం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని చెప్పారు. శుక్రవారం త్రిపురలోని లంకాముర సరిహద్దు అవుట్‌పోస్ట్‌లో బీఎస్ఎఫ్ సిబ్బందిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 'స్మార్ట్ బోర్డర్' ప్రాజెక్టుపై కీలక వ్యాఖ్యలు చేశారు.

**'స్మార్ట్ బోర్డర్ ప్రాజెక్ట్ చివరి దశలో ఉంది'**

సరిహద్దుల భద్రతను ఆధునీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్మార్ట్ బోర్డర్" ప్రాజెక్ట్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని అమిత్ షా ప్రకటించారు. ఈ సరికొత్త విధానాన్ని దేశవ్యాప్తంగా మొదటగా ఏడు నుంచి ఎనిమిది ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కొత్త భద్రతా వ్యవస్థలో అత్యాధునిక సాంకేతికత, స్థానిక పరిపాలన, సరిహద్దు కాపలాదారులు ఉంటారని పేర్కొన్నారు. అయితే, సరిహద్దు ప్రాంతాలను సందర్శించి, చర్చలు జరపాలని కేంద్ర హోం కార్యదర్శిని, బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌ను కోరారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకోవడమే కాకుండా, ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి దేశం నుంచి బయటకు పంపాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు షా గతంలోనే పేర్కొన్నారు.

**వికసిత్ భారత్ కోసం వాటిని నిర్మూలించాల్సిందే!**

మరోవైపు, బీఎస్?ఎఫ్? సిబ్బందిని ఉద్దేశించి కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ సరిహద్దుల్లోని ప్రాంతాలను రక్షించే బాధ్యత బీఎస్?ఎఫ్?పై ఉందని షా పేర్కొన్నారు. ప్రతి సరిహద్దు దానికంటూ ఓ ప్రత్యేకమైన సవాళ్లను కలిగి ఉంటుందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల అక్రమ రవాణా ఉంటే, మరికొన్నింటిలో మానవ అక్రమ రవాణా సమస్యలు ఉంటాయని చెప్పారు. కొన్ని ప్రాంతాలు ఆయుధాల అక్రమ రవాణాను, మరికొన్నింటిలో మాదకద్రవ్యాలు, నకిలీ కరెన్సీ రవాణా కోసం డ్రోన్‌లను ఉపయోగిస్తున్నారని తెలిపారు. అయితే, 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా? మార్చాలంటే వాటిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని చెప్పారు. ఈ విషయంలో బీఎస్?ఎఫ్? తమవంతు కృషి చేస్తోందని పేర్కొన్నారు.

**'దేశ శ్రేయస్సు కోసం గురూజీ ఎంతో కృషి చేశారు'**

ఇదిలా ఉండగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్?ఎస్?ఎస్?) రెండో సరసంఘచాలక్ అయిన గురూజీ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను అమిత్? షా గుర్తుచేసుకున్నారు. "మీలో చాలా తక్కువ మంది మాత్రమే గురూజీ పేరు విని ఉంటారు. అయితే, గొప్ప పనులు సాధించినప్పటికీ, కీర్తి లేదా గుర్తింపును కోరుకోని వ్యక్తులు కొందరు ఉంటారు. పూజ్యనీయ గురూజీ అటువంటి వ్యక్తుల్లో ఒకరు. తన జీవితమంతా అపారమైన సహనం, అచంచలమైన అంకితభావం, భారతమాత పట్ల భక్తితో మెలిగారు. దేశవ్యాప్తంగా లక్షలాది మంది అంకితభావం కలిగిన కార్యకర్తలను తయారు చేయడానికి ఆయన ఎంతో కృషి చేశారు. దేశ శ్రేయస్సు, భద్రత, విద్య, ఆరోగ్యం పట్ల నిబద్ధత కలిగి ఉండి, దేశ సంస్కృతి, చరిత్ర, భాషల పట్ల గర్వపడే వ్యక్తులను ఆయన తీర్చిదిద్దారు. అలాగే ఆర్?ఎస్?ఎస్?ను తీర్చిదిద్దడంలో, దానికి సంస్థాగత రూపాన్ని ఇవ్వడంలో ఆయన కీలక పాత్ర పోషించారు" అని షా పేర్కొన్నారు. ఇక, పర్యావరణ దినోత్సవ సందర్భంగా బీఎస్?ఎఫ్? సిబ్బందితో కలిసి మొక్కలు నాటి కాసేపు వారితో ముచ్చటించారు. చెట్లను నాటే కార్యక్రమంలో భద్రతా దళాలు చూపిన చొరవను షా ప్రశంసించారు. అయితే, ఇది మన సహజ అలవాటుగా మారాలని, అది మన మనుగడకు ఎంతో తోడ్పడుతుందని పేర్కొన్నారు.

## పారిశ్రామిక వ్యర్థాలతో రోడ్ల నిర్మాణం



నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) దేశవ్యాప్తంగా ఆధునిక రహదారి నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా సమాన ప్రాధాన్యతను ఇస్తోంది. తాజాగా ఛత్తీస్‌గఢ్‌లో గ్రీన్ హైవేల నిర్మాణానికి వినూత్న చర్యలు చేపట్టింది. రోడ్డు నిర్మాణం కోసం ఫ్లై యాష్ లేదా పారిశ్రామిక వ్యర్థాలను వినియోగి స్తోంది. మరో వైపు వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేస్తోంది. జంతువుల కోసం జల వనరుల ఏర్పాటు, వాటి నివాసానికి ఆవరణలు ఏర్పాటు చేస్తోంది. ఈ విధంగా అభివృద్ధి-ప్రకృతి మధ్య సమతుల్యతను సాధించేందుకు ఎంతో కృషి చేస్తోంది.

**ఫ్లై యాష్‌తో రహదారి నిర్మాణం**

థర్మల్ పవర్ ప్లాంట్ల నుంచి వెలువడే ఫ్లై యాష్‌ను రహదారి నిర్మాణంలో విరివిగా ఉపయోగిస్తున్నారు. దీనివల్ల రోడ్డు దృఢంగా ఉండటమే కాకుండా, పర్యావరణ కాలుష్యం, ఖర్చులు తగ్గుతాయాని నిపుణులు చెబుతున్నారు. దాంతో 2024-25 ఆర్థిక సంవత్సరంలో, ఛత్తీస్‌గఢ్‌లోని వివిధ ప్రాజెక్టుల్లో 21.7 మిలియన్ మెట్రిక్ టన్నుల (2.17 కోట్ల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించగా, 2025-26 నాటికి ఈ సంఖ్య 6.2 మిలియన్ మెట్రిక్ టన్నులను (62 లక్షల మెట్రిక్ టన్నులు) దాటింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (2026-27), రహదారి నిర్మాణంలో ఇప్పటికే సుమారు 2 మిలియన్ మెట్రిక్ టన్నుల (20 లక్షల మెట్రిక్ టన్నుల) ఫ్లై యాష్‌ను వినియోగించారు. అదనంగా, ఉక్కు పరిశ్రమ స్లాగ్ (వ్యర్థాలు), పాత టైర్ల నుంచి లభించే రబ్బరు, బయో-బిటుమెన్ వంటి ప్రత్యామ్నాయ పదార్థాలను వినియోగిస్తున్నారు. 2024-25లో 30,477 మెట్రిక్ టన్నులు, 2025-26లో 2,691 మెట్రిక్ టన్నుల పునర్వినియోగ పదార్థాలను (రీసైకిల్డ్) ఉపయోగించడం ద్వారా 'గ్రీన్ హైవేల' నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకెళు న్నారు.

**జల సంరక్షణకు ప్రాధాన్యం**

ఎన్‌హెచ్ఏఐ రోడ్ల నిర్మాణంతో పాటు, జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపుపై కూడా ప్రత్యేక చర్యలు చేపడుతోంది. జాతీయ రహదారుల వెంట 13 'అమృత్ సరోవరాలు' (జల వనరులు) నిర్మించింది. వర్షపు నీటి సేకరణను ప్రోత్సహించేందుకు ఒక సంవత్సరంలోనే నీటి సేకరణ గుంతల సంఖ్యను 14 నుంచి 105కు పెంచింది. నిర్మాణ పనుల సమయంలో మొక్కలకు నీళ్లు పోయడానికి తాగునీటిని వినియోగించకుండా, మురుగునీటి శుద్ధి కేంద్రాల(ఎస్‌టీపీలు) నుంచి సేకరించిన 323 కిలోలీటర్ల శుద్ధి చేసిన నీటిని వినియోగించారు.

**వన్యప్రాణుల రక్షణకు ఆధునిక సొరంగం**

ఛత్తీస్‌గఢ్‌లోని సీతానది-ఉదంతి అభయారణ్య ప్రాంతంలో సుమారు 3 కిలోమీటర్ల పొడవున అత్యాధునిక సొరంగాన్ని ఎన్?హెచ్?ఏఐ నిర్మిస్తోంది. దీని ద్వారా వాహనాల రాకపోకలు భూగర్భ మార్గంలోకి మళ్లుతాయి. తద్వారా వాహనాలు వన్యప్రాణుల సహజ ఆవాసాల వైపు వెళ్లడం తగ్గుతుంది. అలాగే శబ్ద కాలుష్యం వల్ల వన్యప్రాణులు, పక్షులు ఇబ్బందులు పడకుండా ఎన్?హెచ్?ఏఐ శబ్దాన్ని నియంత్రించే పరికరాలను ఏర్పాటు చేసింది. అదనంగా చెట్లపై నివసించే జంతువుల కోసం 'మంకీ కానోపీలు' ఏర్పాటు చేస్తోంది. అంతే కాకుండా ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంచారాన్ని సులభతరం చేయడానికి ఏనుగుల మార్గాలు, జంతువుల అండర్‌పాస్‌లు అభివృద్ధి చేయనుంది.

**తేనెటీగల కారిడార్లు, ఔషధ పార్కుల ఏర్పాటు**

రహదారుల పక్కన "తేనెటీగల కారిడార్లను" అభివృద్ధి చేసే ప్రణాళికపై ఎన్?హెచ్?ఏఐ పనిచేస్తోంది. ఈ చొరవ తేనెటీగల సంఖ్యను పెంచడం, రైతుల పంటలలో సహజ పరాగ సంపర్కాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల దిగుబడి పెరిగే అవకాశం కూడా ఉంది. అంతేకాకుండా, ఖాళీగా, బీడుగా ఉన్న భూములలో ఔషధ పార్కులను అభివృద్ధి చేయనున్నారు. వీటిలో వేప, తులసి, కలబంద, ఉసిరి వంటి ఔషధ మొక్కలను నాటుతారు. "ఏక్ పెడ్ మా కే నామ్ 2.0" (తల్లి పేరు మీద ఒక చెట్టు 2.0) ప్రచారం కింద, గత సంవత్సరం ఛత్తీస్‌గఢ్‌లో జాతీయ రహదారుల వెంట, రోడ్డు డివైడర్లపై 250,000 పైగా మొక్కలు నాటారు. ఈ చొరవ హరిత రహదారుల అభివృద్ధికి కొత్త ఊపునిచ్చింది.

# లాసెట్‌లో మావోయిస్టు మాజీ అగ్రనేత సత్తా

మావోయిస్టు మాజీ అగ్రనేత తిప్పిరి తిరుపతి (దేవ్‌జీ) న్యాయవాద వృత్తిలో కొనసాగాలనుకుంటున్నారు. దీనికోసం ఇటీవల ఐదేళ్ల న్యాయ విద్య కోర్సు ప్రవేశ పరీక్షలు రాశారు. ఆ ఫలితాలు గురువారం విడుదల కాగా, దేవ్‌జీ 57 మార్కులు సాధించి 349వ ర్యాంకును సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి చివర్లో ఆయన పోలీసులకు లొంగిపోయిన విషయం తెలిసిందే.

**ఇటీవల ఇంటర్ పరీక్షకు హాజరు**

దేవ్‌జీ 1980-82 సంవత్సరాల్లో జగిత్యాల జిల్లా కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ (ఎంపీసీ) చదివారు. అయితే ఓ సబ్జెక్టు మిగిలిపోవడంతో ఆయన ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతిని తీసుకున్నారు. మే 13న ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాశారు. దీనికి సంబంధించిన ఫలితాలు ఇంకా విడుదల కాలేదు. న్యాయ విద్యలో చేరాలనే కోరికతో ఈ ప్రవేశ పరీక్షలు రాసి అర్హత సాధించారు. 57 మార్కులతో 349వ ర్యాంకును కైవసం చేసుకున్నారు.

**ఫలితాలు విడుదల చేసిన ఉన్నతాధికారులు**

తెలంగాణ లాసెట్, తెలంగాణ పీజీఎల్‌సెట్ -2026 ప్రవేశ పరీక్షల ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. హైదరాబాద్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగారం ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఈ పరీక్షలకు సంబంధించిన ఫలితాలను విడుదల చేశారు. పీజీ లా కామన్



ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ పీజీఎల్‌సెట్), మూడు, ఐదు సంవత్సరాల లా కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీ లాసెట్) ప్రవేశ పరీక్షలను ఈ సంవత్సరం హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం మే 18న నిర్వహించింది.

**లాసెట్ ఫలితాలిలా**

లాసెట్ ప్రవేశ పరీక్షల్లో సుమారుగా 73 శాతం మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో ఈసారి 66,864 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వారిలో 54,374 మంది ఈ పరీక్షలు రాశారు. అందులో 39,673 మంది కనీస మార్కులు సాధించారు. వీరంతా కన్వీనర్ కోటా కింద సీట్లు పొందేందుకు అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో 60 సంవత్సరాలు దాటిన వారు మూడేళ్ల ఎల్‌ఎల్‌బీలో 348 మంది, ఐదేళ్ల ఎల్‌ఎల్‌బీలో 21 మంది ఉండగా ఎల్‌ఎల్‌ఎంలో 82 మంది అర్హత సాధించారని వెల్లడించారు.

అసలెవరీ దేవ్‌జీ

జగిత్యాల జిల్లా కోరుట్లకు చెంది తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్? జీ ఇంటర్మీడియట్ వరకూ చదువుకున్నారు. తర్వాత 1980 దశకంలో నాటి పీపుల్స్?వార్? కార్యక్రమానికి ఆసక్తుడై దానిలో చేరారు. అప్పట్లో జగిత్యాల జైత్రయాత్రతో ఉత్తర తెలంగాణలో ఉవ్వెత్తున ఎగసిపడిన ఉద్యమ ప్రభావంతో అప్పుడు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. చదువును మధ్యలోనే వదిలేసి రాడికల్ స్టూడెంట్స్ యూనియన్ భావజాలానికి ఆకర్షితుడయ్యారు. అనంతరం తిప్పిరి తిరుపతి ఉద్యమంలోకి ప్రవేశించారు.


**అనేక పేర్లతో చలామణి అవుతూ**

తెలుగు, హిందీ, గోండి భాషల్లో దేవ్?జీ అనర్గళంగా మాట్లాడగలరు. ఈయన దేవ్‌జీ, సుదర్శన్?, సంజీవ్?, కుమ్ముదాదా అనే ఇరత పేర్లతో చెలామణి అయ్యారు. దేవ్?జీ మొదట్లో గడ్చిరోలి ప్రాంతంలో దళ సభ్యుడిగా చేరారు. తర్వాత ఏరియా, డివిజినల్ కమాండర్?గా అనేక పదవుల్లో పనిచేశారు. దండకారణ్యం ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2001లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ, సెంట్రల్ మిలిటరీ కమిషన్‌కు ఇన్‌ఛార్జిగానూ గతంలో పనిచేశారు. సెంట్రల్ రీజినల్ బ్యూరో(సీఆర్‌బీ)కు దేవ్?జీ మార్గదర్శకత్వం వహించారు. పొలిట్ బ్యూరోలో సభ్యుడిగానూ ఉన్నారు.

# అభివృద్ధిలో పోటీ పడుతున్న రాష్ట్రాలు

-మొదటిపేజీ తరువాయి

చాటాయి. ఇక రాజకీయంగా సైతం తనదైన మార్కు చాటుకున్నాయి రెండు రాష్ట్రాలు. రెండు రాష్ట్రాల ప్రజలు రాజకీయంగా భిన్న వైఖరి ప్రదర్శించారు. అయినా సరే తన రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శించారు.రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు అనుభవజ్ఞులకు ప్రాధాన్యమిచ్చారు. ఏపీలో చంద్రబాబు, తెలంగాణలో కెసిఆర్ కు ఛాన్స్ ఇచ్చారు. రాజధాని లేని ఏపీని చంద్రబాబు అయితేనే అభివృద్ధి చేయగలరని ప్రజలు ఆశించారు. తెలంగాణ తెచ్చిన నాయకుడిగా కెసిఆర్ ను గుర్తించి.. అదే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లగలరని భావించి అవకాశం కల్పించారు. అయితే ఏపీలో ఐదేళ్లకే అధికార మార్పిడి చేశారు. తెలంగాణలో మాత్రం కెసిఆర్ కు తొమ్మిదేళ్లపాటు అవకాశం కల్పించారు. మూడోసారి ఛాన్స్ ఇవ్వకపోగా.. ఏపీలో చంద్రబాబుకు మాత్రం రెండో ఛాన్స్ ఇచ్చి బ్యాలెన్స్ చేశారు. తెలంగాణకు విద్యుత్ సమస్యలు, ఆంధ్రకు ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని ఎక్కువ మంది అంచనా వేశారు. కానీ ఆ సమస్యలన్నింటినీ రెండు రాష్ట్రాలు అధిగమించాయి అని చెప్పవచ్చు. ఉమ్మడి రాష్ట్రపరంగా వెనుకబాటు ఉన్నా.. విభజిత రాష్ట్రాలుగా మిగతా దక్షిణాది రాష్ట్రాలకు గట్టి పోటీ ఇచ్చాయి.ఏపీలో మధ్యలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు ప్రజలు. తెలంగాణలో రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ ను గుర్తించి ఛాన్స్ కల్పించారు. ఇలా రాజకీయంగా కూడా బ్యాలెన్స్ చేశారు ఉభయ రాష్ట్రాల ప్రజలు.రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పుష్కర కాలంలోనే అంతరం పోయింది. మళ్లీ పాత రోజులు మాదిరిగానే సోదర భావం పెరిగింది. పారిశ్రామికంగా తెలంగాణ అభివృద్ధి



సాధించగా.. ఏపీ కూడా నవనిర్మాణ దిశ గా అడుగులు వేసింది. పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల మధ్య కొన్ని రకాల విభజన సమస్యలు ఉండిపోయాయి. చంద్రబాబు, కెసిఆర్ సమయంలో జరగలేదు. కెసిఆర్ కు మిత్రుడైన జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా మోక్షం కలగలేదు. కానీ ఇటు చంద్రబాబు, అటు రేవంత్ వచ్చిన తర్వాత మాత్రం పురోగతి పెరిగింది. రాష్ట్ర విభజనతో ఏపీ ప్రజలు బాధపడ్డారు మొదట్లో. కానీ పుష్కరకాలం తర్వాత మాత్రం మంచిదే అన్న అభిప్రాయానికి వచ్చారు. తెలంగాణ ప్రజలు ప్రారంభంలో సంబరపడ్డారు. కానీ ఇప్పుడు ఉమ్మడిగా ఉంటేనే కొంత కలిసి వచ్చేదేమో అనే రీతిలో ఆలోచన చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్ అనేది అక్కడి ప్రజల్లో తగ్గింది. ఆ సెంటిమెంట్తో రాజకీయాలు చేసిన పార్టీల హవా కూడా తగ్గింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలు ఇప్పుడు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నాయి. ప్రజల ఆకాంక్ష కూడా అదే.

# గ్రేటర్ ఎన్నికల కోసం త్రిశూల వ్యూహం

**సికింద్రాబాద్ :** హైదరాబాద్ వేదికగా జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సభకు పర్మిషన్ నిరాకరణ.. ఆ తర్వాత జరిగిన హైడ్రామా టాలీవుడ్ యాక్షన్ సినిమాను తలపిస్తోంది. పవన్ కల్యాణ్‌ను టార్గెట్ చేస్తూ అధికార కాంగ్రెస్ పార్టీ మంత్రులు, నేతలు ఊహించని స్థాయిలో అగ్రెసివ్‌గా దాడికి దిగడం వెనుక.. కేవలం ఒక ప్రెస్ మీట్ వివాదం మాత్రమే లేదు. దీని వెనుక వచ్చే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు, జీహెచ్‌ఎంసీ ఎన్నికలను ప్రభావితం చేయగల అత్యంత లోతైన త్రిశూల వ్యూహం దాగి ఉందనేది రాజకీయ విశ్లేషకుల అంచనా. పవన్ కల్యాణ్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఒక ఇండోర్ మీటింగ్ పెట్టుకుంటే.. దానికి పర్మిషన్ నిరాకరించడమే కాకుండా, గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ మంత్రులు పొన్నం ప్రభాకర్ వంటి వారు ప్రెస్ మీట్లు పెట్టి పవన్‌ను తెలంగాణ వ్యతిరేకి గా ప్రొజెక్ట్ చేయడానికి తీవ్రంగా ప్రయత్నించారు. కాంగ్రెస్ ఇంతలా రియాక్ట్ అవ్వడం వెనుక ఒక స్పష్టమైన ఫియర్ సైకాలజీ కనిపిస్తోంది. పవన్ వెనుక కేంద్రంలోని బీజేపీ పెద్దల హస్తం ఉందనేది కాంగ్రెస్ అనుమానం. తెలంగాణలో కాంగ్రెస్‌ను ఒంటరిగా ఢీకొట్టడం బీజేపీకి కష్టమే అయినా.. అదే బీజేపీకి పవన్ కల్యాణ్ గ్లామర్, గ్రేటర్ హైదరాబాద్‌లోని సెటిలర్ల ఓట్లు జతకలిస్తే సమీకరణాలు తారుమారవుతాయని కాంగ్రెస్ భయపడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసే పోటీ చేసినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. కానీ, అప్పటి పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితి వేరు. నాడు ఏపీలో పవన్ కల్యాణ్ కేవలం ఒక నేత మాత్రమే. కానీ నేడు ఏపీలో డిప్యూటీ సీఎంగా పవన్ ఇక్కడికి వచ్చారు. ఆయన గ్రాఫ్ ఇప్పుడు పీక్స్‌లో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో దాదాపు 30 నుంచి 40 శాతం ఉన్న ఆంధ్రా సెటిలర్లు, కమ్మ-కాపు సామాజికవర్గాలు, యువతలో పవన్‌కు ఉన్న క్రేజ్.. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ అవకాశాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. అందుకే, పవన్‌కు ఇక్కడ స్పేస్ ఇవ్వకూడదని కాంగ్రెస్ దూకుడు ప్రదర్శిస్తోంది. ఈ వివాదంలో అత్యంత ఆసక్తికరమైన మలుపు.. పవన్ కల్యాణ్ ప్రెస్ మీట్‌లో కాంగ్రెస్‌ను కడిగిపారేస్తూనే, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ప్రశంసలు కురిపించడం. కేసీఆర్ ఒక గొప్ప సంస్కృతి గల నాయకుడని, ఆయన ఎప్పుడూ ఆంధ్రా




ప్రజలను అగౌరవపరచలేదని పవన్ సర్టిఫికేట్ ఇచ్చారు. దీనికి తగ్గట్లుగానే కేటీఆర్.. పవన్ కల్యాణ్ విషయంలో ప్రజాస్వామికంగా స్పందించారు. గతంలోనూ జనసేన పోటీ చేసిందని గుర్తు చేశారు. పవన్‌ను నేరుగా విమర్శించకుండా చాలా జాగ్రత్త పడ్డారు. పవన్ కల్యాణ్ పట్ల బీఆర్ఎస్ సాఫ్ట్ కార్నర్ మెయింటైన్ చేయడం వెనుక భవిష్యత్తు పొలిటికల్ ఫ్రెండ్‌షిప్ సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అలాగే పవన్ కూడా తనకు కేటీఆర్ మంచి స్నేహితుడని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ వ్యూహం చాలా స్పష్టంగా ఉంది. పవన్ కల్యాణ్‌కు బీఆర్ఎస్, బీజేపీ జతకట్ట కుండా ఉండాలంటే.. ముందుగా పవన్‌ను తెలంగాణ అస్తిత్వానికి శత్రువు గా చిత్రించాలి. తెలంగాణ ఎవరి అయ్య జాగీరు కాదు అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలను అస్త్రంగా చేసుకుని.. ఆయన తెలంగాణ అమరవీరులను, గద్దర్ వంటి ఐకాన్లను అవమానించారంటూ కాంగ్రెస్ సెంటిమెంట్‌ను రగిల్చే ప్రయత్నం చేస్తోంది. ఒకవేళ బీఆర్ఎస్ గనుక పవన్‌కు బహిరంగంగా మద్దతు ఇస్తే.. అప్పుడు బీఆర్ఎస్‌ను కూడా తెలంగాణ ద్రోహిగా ముద్ర వేసి, సెంటిమెంట్‌తో పొలిటికల్ మైలేజ్ పొందాలనేది రేవంత్ రెడ్డి మార్క్ స్కెచ్ అనుకోవచ్చు.రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్‌ను గద్దె దించడమే లక్ష్యంగా ప్రతిపక్షాలు ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత దేశవ్యాప్తంగా మారిన పరిణామాలతో.. వచ్చే అసెంబ్లీ లేదా గ్రేటర్ ఎన్నికల నాటికి బీజేపీ + బీఆర్ఎస్ + జనసేన కూటమిగా ఏర్పడినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఏపీలో జగన్‌ను గద్దె దించడానికి మూడు భిన్న ధ్రువాలు ఎలాగైతే కలిసాయో.. రేపు తెలంగాణలో రేవంత్ రెడ్డిని గద్దె దించడానికి బీజేపీ-జనసేనతో బీఆర్ఎస్ జతకట్టే అవకాశాలను కొట్టిపారేయలేం.ఏది ఏమైనప్పటికీ, పవన్ కల్యాణ్ హైదరాబాద్ ఎంట్రీతో తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ చేస్తున్న అగ్రెసివ్ అటాక్.. పవన్‌ను వెనక్కి నెట్టడం పక్కన పెడితే, ఆయనను తెలంగాణ పాలిటిక్స్‌లో మరింత సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మార్చేసింది. పవన్ వెనుక ఉన్న బీజేపీ వ్యూహాలు, బీఆర్ఎస్ వేస్తున్న అడు గులు చూస్తుంటే.. మున్ముందు తెలంగాణలో ఊహించని పొలిటికల్ ఈక్వేషన్లు తెరపైకి రావడం ఖాయంగా కనిపిస్తోంది.

## ఆ ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తిచేస్తాం

-మొదటిపేజీ తరువాయి

జలాలపై మహారాష్ట్ర సీఎం దాగుడుమూతలు అడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. చర్చలకు రమ్మంటే కూడా రాకుండా పారిపోతున్నారని ఆక్షేపించారు. రైతుల కష్టాలు తీర్చేందుకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తామన్న ఆయన కృష్ణా జలాల వివాదం 60 ఏళ్లుగా రావణకాష్ఠంలా రగులుతోందన్నారు. పక్కరాష్ట్రంతో చర్చలు జరిపి డిసెంబర్ లోగా పాలమూరు జలాలపై అనుమతులు సాధిస్తామన్నారు. ఏపీపై ఒత్తిడి తెచ్చి లేదా కొట్లాడి ఎన్?వోసీ తీసుకొస్తామన్నారు.

పాలమూరు రంగారెడ్డికి 90 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధిస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిండి ప్రాజెక్టుకు 20 టీఎంసీల నీళ్లకు అనుమతులు సాధించే బాధ్యత తనదని పేర్కొన్నారు. ఉద్దండాపూర్ వరకు ప్రాజెక్టులను ఏడాదిలోగా పూర్తి చేస్తామని వివరించారు. రెండున్నరేళ్లలో జూరాల వద్ద కొత్త రిజర్వాయర్?ను నిర్మిస్తామని చెప్పారు. కర్ణాటక, మక్తల్ సరిహద్దుల్లో బ్రిడ్జి కమ్ బ్యారెజ్?ను కడుతామన్నారు. పాలమూరు ప్రాజెక్టుకు గ్రీన్ ఛానెల్ ద్వారా నిధులను ఇస్తామని తెలిపారు. 2029 ఎన్నికల్లో కాంగ్రెస్?ను మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామని వివరించారు. పాలమూరు జిల్లాను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఔర్ ఏక్ బార్ కాంగ్రెస్ సర్కారు అని ప్రజలతో కలిసి సీఎం నినాదించారు.

"కేసీఆర్, ఆయన కుమారుడు, మనవడు రాజ్యాలు ఏలుతారట. వృత్తి పనులు చేసుకునేవారు ఏళ్ల తరబడి అలాగే ఉండాలట. 20 ఏళ్ల క్రితం మీ జిల్లాలో నాటిన మొక్క తెలంగాణ సీఎంగా వృక్షమై నిలబడ్డాడు. నాటి మాదిరిగానే పాలమూరులో ఇప్పుడూ 10 లక్షల ఎకరాలకే నీళ్లు అందుతున్నాయి. గతంలో పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులను పట్టించుకోలేదు. రూ.22 వేల కోట్లలో రూ.8 వేల కోట్లు పాలమూరు ప్రాజెక్టులకు ఖర్చు చేశాం. 200 ఎకరాల్లో ఎడ్యుకేషన్ క్యాంపస్ ఏర్పాటు చేసుకుంటున్నాం. రెండు పడక గదుల ఇళ్లు కట్టినచోటే మీరు ఓట్లు అడగాలి. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన చోటే నేను ఓట్లు అడుగుతా. మీకు డిపాజిట్ వస్తే నా పేరు మార్చుకుంటా"

మీరు చేసిన పాపాలు ప్రజలు మరువరు : కరీంనగర్‌లో ఓడిపోతానేమోనని ఒక నేత పాలమూరుకు వచ్చారని సీఎం రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నామని, పాలమూరు నుంచి పార్లమెంటు సభ్యుడిగా కేసీఆర్‌ను గెలిపించుకున్నామని గుర్తు చేశారు. ఐదేళ్లు పార్లమెంటు సభ్యుడిగా ఉన్నా ఐదుసార్లు కూడా పాలమూరుకు రాలేదని ఆరోపించారు. మేకవన్నిన పులి అని తెలియక కేసీఆర్‌ను ప్రజలు రెండుసార్లు గెలిపించారని, బీఆర్ఎస్ నేతలు పాదయాత్రలు కాదు, పొర్లుదండాలు పెట్టినా పాపాలు తీరవన్నారు. మీరు చేసిన పాపాలను ఎన్నటికీ ప్రజలు మరువరని రేవంత్ రెడ్డి అన్నారు. సమస్యల పరిష్కారంపై రైతులకు ఎప్పుడైనా భరోసా ఇచ్చారా అని ప్రశ్నించారు.

## రాష్ట్రవ్యాప్తంగా 3 రోజుల పాటు భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలను జారీ చేసింది. శనివారం (రేపు) నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, నాగర్?కర్నూల్ జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది. రాష్ట్రంలోని మిగతా అనేక ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. వర్షాల కారణంగా రాష్ట్రంలో రానున్న నాలుగు రోజుల్లో క్రమంగా రెండు నుండి మూడు డిగ్రీల ఎండ తగ్గే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. గరిష్ఠ ఉష్ణోగ్రతల నుంచి కాస్త ఉపశమనం లభించనున్నట్లు ప్రకటించింది.

**నేటి వర్షపాతం ఇలా**

నేడు హైదరాబాద్, జనగామ, వరంగల్, ములుగు, పెద్దపల్లి జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మంచిర్యాల జిల్లాల్లో తేలిక పాటి వర్షాలు కురవనున్నట్లు తెలిపింది. భద్రాద్రి, ఖమ్మం, మహబూబాబాద్, ఉమ్మడి మహబూబ్‌నగర్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురవనున్నాయని వెల్లడించింది. పలు జిల్లాల్లో గంటకు 40-60 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

## కర్రెగుట్టల్లో ప్రగతి 'పథాలు'



-మొదటిపేజీ తరువాయి

దాదాపు ఇక్కడున్న మావోయిస్టులందరూ జన జీవనంలో కలిసిపోయారు. ప్రస్తుతం కర్రెగుట్టలో శాంతియుత వాతావరణం నెలకొంది. క్రమంగా ఈ ప్రాంతం ప్రగతి బాట పట్టి ఎకో టూరిజం దిశగా వడిగా అడుగులు వేస్తోంది. అడవులకు నెలవైన ములుగు జిల్లాలో అటవీ సోయగం పర్యాటకులను మరింత ఆకర్షిస్తోంది.

ఇరు రాష్ట్రాల సమన్వయంతో : మావోయిస్టుల ప్రాబల్యంతో ఒకప్పుడు కర్రెగుట్టలో అడుగు పెట్టడానికి సంక్లిష్టంగా ఉండేది. కానీ నేడు ఈ కీకారణ్యం సైతం అభివృద్ధి పథం వైపు అడుగులేస్తుంది. ప్రభుత్వ కార్యాచరణలో భాగంగా వాజేడు మండలంలోని మురుమూరు నుంచి పామునూరు, డోలి, జెల్లా ప్రాంతాలను కలుపుకుంటూ రూ.30 కోట్ల వ్యయంతో దాదాపు 28 కిలోమీటర్ల మేర రోడ్డు పూర్తి చేశారు. ఛత్తీస్?గఢ్? రాష్ట్ర పరిధిలో ఉన్న ఊసూరు ఠానాలోని పూజారికాంకేర్?ను అనుసంధానిస్తూ తడపల ఫార్వర్డ్? ఆపరేటింగ్ బేస్?(ఎఫ్?వోబీ)ల దాకా సుమారు 10 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించేలా ఆ రాష్ట్రం సన్నాహాలు చేసింది.

**సాయుధ బలగాల నిఘా కింద**

రహదారుల నిర్మాణం కోసం గుట్టలను తొలచడం అతి కష్టంతో కూడుకున్న పని. వాటిని అవసరం మేరకు తొలుచుకుంటూ రోడ్లుగా మలుస్తున్నారు. మరో 800 మీటర్ల రహదారి నిర్మాణం పూర్తయితే ఇరు రాష్ట్రాల మధ్య రవాణాకు మార్గం సుగమం అవుతుంది. దండకారణ్యంలో కార్మికుల రక్షణ కోసం పామునూరు, మురుమూరు, తడప ప్రాంతాల్లో అధికారులు ఎఫ్?వోబీలను సిద్ధం చేశారు. ఆ సాయుధ బలగాల సమక్షంలోనే ప్రగతి పథాలను ముందుకు సాగిస్తున్నారు.

**ఎకో టూరిజం కోసం ప్రణాళికలు**

కర్రెగుట్టల్లో కనుచూపు మేర పచ్చదనం, చుట్టూతా కొండలు, గలగలమని పారే సెలయేర్లు, పక్షుల సవ్వడులు, అటవీ జంతువుల సంచారంతో ఈ సోయగాలు పర్యాటకులను కట్టిపడేస్తాయి! వాజేడు మండలంలోనే తెలంగాణ నయాగారా పిలిచే బొగత జలపాతం ఉంటుంది. సుమారు 700 అడుగుల ఎత్తు నుంచి దూకే ముత్యంధార జలపాతం కూడా ఈ మండలంలోనే ఉంది. ప్రకృతి రమణీయతకు మారుపేరైన ఈ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటకం (ఎకో టూరిజం)గా రూపొందించాలని అటవీశాఖ భావిస్తోంది.

ఈ కార్యాచరణలో భాగంగా కర్రెగుట్టల్లోని జలాశయమైన గుండ్లవాగు పైభాగాన వాచ్? టవర్? నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. పర్యాటకులు బస చేసేందుకు అవసరం మేరకు మరి కొన్ని చోట్ల గుడారాలు(టెంట్) ఏర్పాట్ల కోసం కూడా ప్రణాళికలు రూపొందించారు.

**అటవీ జంతువులకు ఆలవాలం**


కర్రెగుట్టల ప్రాంతం భౌగోళికంగా ములుగు జిల్లాలోని వెంకటాపురం, వాజేడు మండలాలు, ఛత్తీస్?గఢ్? రాష్ట్రం బీజాపూర్? జిల్లాలోని పూజారికాంకేర్? పరిధిలో ఉన్న సుమారు 700 ఎకరాల వైశాల్యంతో ఈ అటవీ విస్తరించి ఉంది. ఛత్తీస్?గఢ్?, మహారాష్ట్రలోని నేషనల్? పార్క్?లు? కూడా కొంత మేరకు ఈ ప్రాంతలో విలీనమై ఉంటాయి. ఈ అభయారణ్యం వన్య ప్రాణులకు ఆశ్రయం కల్పిస్తుడటంతో వాటి సంచారం ఎక్కువగా ఉంటుంది.

ఇటీవల కర్రెగుట్టల్లో చిరుత సంచరిస్తున్నట్లు వెలుగులోకి రాగా, రెండేళ్ల కిందట పెద్దపులి సైతం ఈ అభయారణ్యంలో అడుగుపెట్టిందని అటవీ శాఖ వివరించింది. ప్రస్తుతం వందల సంఖ్యలో అడవి జంతువులు ఆశ్రయముంటున్నాయని అధికారులు చెబుతున్నారు.

మన తొలివెలుగు

# ప్రాంతీయ పార్టీలకు ఏమౌతోంది

రాజకీయ పార్టీలు సిద్ధాతాలు ప్రాతిపదికను కాకుండా కేవలం కొన్ని నిర్దిష్ట సమీకరణాల వల్లే ముక్కలవుతున్నాయని స్పష్టమవుతోంది. ప్రాంతీయ పార్టీలలో అత్యధికం కుటుంబ పార్టీలుగా మారడం వాటి పతనానికి ప్రధాన కారణం. అధినేత తర్వాత ఆ స్థానం వారసులకే దక్కాలనే పట్టుదల, దశాబ్దాలుగా పార్టీని నమ్ముకున్న సీనియర్లలో తీవ్ర అసంతృప్తిని రగిలిస్తోంది. మహారాష్ట్రో మహారాష్ట్రలో పవార్, బెంగాల్‌లో, యూపీలో యాదవ్ కుటుంబంలో జరిగిన గొడవలు దీనికి లైవ్ ఎగ్జాంపుల్స్ఈడీ, సీబీఐ, ఐటీ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులు ప్రస్తుత రాజకీయంలో కీలక పాత్ర పోషిస్తున్నాయనే మరో ఆరోపణ బలంగా ఉంది. అవినీతి కేసుల విచారణలు ఎదుర్కొంటున్న చాలా మంది నాయుకులు, తమ రాజకీయ ఉనికిని , ఆస్తులను కాపాడుకోవడానికి అధికార పక్షంతో, కేంద్రంలో ఉన్న పార్టీతో కలవడానికో, లేదా సొంత పార్టీని చీల్చడానికో సిద్ధపడుతున్నారు. ఆధునిక రాజకీయంలో భావజాలం అనేదానికి విలువ లేకుండా పోయింది. ఒకప్పుడు బద్ధశత్రువులుగా ఉన్న పార్టీలు కేవలంం అధికారం కోసం జత కట్టడం ఆ తర్వాత ప్రయోజనాలు నెరవేరకపోతే చీలిపోవడం సర్వసాధారణమైపోయింది. విపక్షాలకు కాలం చెల్లిపోలేదు. కానీ వారి పాత పద్ధతులకు మాత్రం కాలం చెల్లింది. వారసత్వ రాజకీయాలు, ద్వితీయ శ్రేణి నాయకత్వం లేకపోవడం, కేవలం అధికార పక్షాన్ని తిట్టడమే ఎజెండాగా పెట్టుకవడం వల్ల ప్రజల్లో విశ్వసనీయత తగ్గుతోంది. విపక్షాలు కేవలం ఎన్నికల పొత్తులపై కాకుండా, ప్రజా సమస్యలపై క్షేత్రస్థాయిలో పోరాడలి. అప్పుడే మళ్లీ ప్రజల ఆదరణను పొందగలవు. లేదంటే ప్రాంతీయ పార్టీల మనుగడ హిస్టరీగా మారిపోనుంది. ప్రజాస్వామ్యానికి బలమైన ప్రతిపక్షం ప్రాణం లాంటిది. పాలకుల తప్పిదాలను ఎత్తి చూపుతూ, ప్రజల పక్షాన నిలబడాల్సిన విపక్షాలు నేడు భారత్ రాజకీయాల్లో ఉనికి కోసం పోరాడుతున్నాయి. ఒకప్పుడు ఢిల్లీ పీఠాన్ని శాసించిన శక్తులు, రాష్ట్రాల్లో దశాబ్దాల పాటు ఏక ఛత్రాధిపత్యం వహించిన ప్రాంతీయ పార్టీలు నేడు అంతర్గత కలహాలు, ఫిరాయింపులు, సాంకేతిక సమస్యలతో సతమతమవుతున్నాయి. ఢిల్లీ నుంచి దేశం అన్ని రాష్ట్రాల్లో ఇలాంటి పరిస్థితి ఎదుర్కొంటున్నాయి. అయితే విపక్షాల ఈ పరిస్థితికి కారణం ఏంటీ? ఇప్పుడు చోటు చేసుకుంటున్న పరిణామాలు పంపిస్తున్న సంకేతాలు ఏంటో చూద్దాం. మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌లో తిరుగుబాటు చోటుచేసుకుంది.



బుధవారం నాడు తిరుగుబాటు ఎమ్మెల్యేలు తామే అసలైన తృణమూల్ అని స్పీకర్‌కు లేఖ రాశారు. ఎక్కువ మంది తిరుగుబాటు ఎమ్మెల్యేలు ఉన్నందున పార్టీ అధికారం ఇప్పటికే మమత చేతుల నుంచి జారిపోయింది. తృణమూల్ గుర్తుపై గెలిచిన 80 మందిలో, 60 మంది ఇప్పుడు రెబెల్స్‌గా మారారు. ప్రతిపక్ష నాయకురాలు రీటబ్రత బెనర్జీ విలేకరుల సమావేశంలో, "మేము తృణమూల్ కాంగ్రెస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాము" అని అన్నారు. 2022లో మహారాష్ట్రలో ఇలాంటి పరిణామాలు ఎదురయ్యాయి. అప్పటి వరకు శివసేనలో నమ్మిన బంటుగా ఉంటూ వచ్చిన ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటు చేశారు. ఉద్ధవ్ థాకరే శివసేన నుంచి మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది ఎమ్మెల్యేలు విడిపోయారు. వారి పిటిషన్ ఆధారంగా, ఎన్నికల సంఘం అప్పటి తిరుగుబాటు శిబిరాన్ని నిజమైన శివసేనగా ప్రకటించింది. షిండే నిజమైన శివసేన గుర్తించి 'బాణం, విల్లు' చిహ్నం లభించింది. బాలాసాహెబ్ థాకరే సృష్టించిన పార్టీ, ఆ పార్టీ చిహ్నం రెండూ థాకరే కుటుంబం నుంచి జారి పోయాయి. తర్వాత ఎన్సీపీలో చీలక వచ్చింది. శరద్ పవార్ మేనల్లుడు అజిత్ పవార్ మెజారిటీ ఎమ్మెల్యేలతో పార్టీని వీడి వేరు కుంపటి పెట్టారు. తమదై నిజమైన ఎన్సీపీ అంటూ ప్రకటించారు. దీంతో శరద్ పవర్ కూడా తన ఒరిజినల్ పార్టీని కోల్పోయారు. ఇప్పుడు పశ్చిమ బెంగాల్‌లో కూడా అదే సీన్స్ రిపీట్ అవుతున్నాయి. ఢిల్లీలో ఆప్ పరిస్థితి అలానే ఉంది. ఇప్పటికే మెజారిటీ ఎంపీలు ఆ పార్టీని వీడి బీజేపీలో చేరారు. తమకను ఆప్ ఎల్పీని విలీనం చేస్తున్నట్టు ప్రకటించారు. తర్వాత పంజాబ్ వంతు వస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఎన్నికలకు మరెంతో కాలం లేనందున అలాంటి పరిస్థితి లేకుండా నేరుగా ఎన్నికల ముందే పార్టీ చీలిపోనుందని అంటున్నారు. సమాజ్‌వాదీ పార్టీ, రాష్ట్రీయ జనతా దళ్ వంటి పార్టీలు తమ ఉనికి కోసం నిరంతరం పోరాడాల్సి వస్తోంది. లోక్‌జనశక్తి లాంటి పార్టీలు ఇప్పటికే కుటుంబ కలహాలతో చీలిపోయాయి. తమిళనాడులో ద్రవిడ రాజకకీయ చరిత్రలో అన్నాడీఎంకేకు ప్రత్యేక స్థానం ఉంది. అయితే జయలలిత మరణం తర్వాత ఆ పార్టీ రెండుగా చీలిపోయింది. ఎడప్పాడి పళనిస్వామి, ఓ పన్నీర్ సెల్వం, శశికళ, టీటీవీ దినకర్ వర్గాలుగా విడిపోయారు. ఇలా విడిపోవడంతో తర్వాత ఎన్నికల్లో డీఎంకే భారీ మెజారిటీతో విజయం సాధించింది. ఇప్పుడు విజయ్ టీవీకే అధికారం చేపట్టిన తర్వాత ఒరిజినల్ అన్నాడీఎంకే విడిపోతోంది. చాలా మంది ఎమ్మెల్యే తిరుగుబాటుకు రెడీగా ఉన్నారు. ఇప్పటికే కొందరు రాజీనామా చేశారు. మరికొందరు చర్చలు జరుపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు ఇరవ్వుడు ప్రతిపక్ష హోదా చుట్టూ తిరుగుతున్నాయి. గత ఎన్నికల్లో 175 స్థానాలకు కానూ కేవలం 11 స్థానాలకే పరిమితం అయిన వైఎస్ఆర్ కాంగ్రెస్ ఇప్పుడు అసెంబ్లీలో తన గొంతు వినిపించడానికి న్యాయపోరాటం చేస్తోంది. అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదా దక్కాలంటే పతి శాతం సభ్యులు ఉండాలి. అంటే రాష్ట్రంలో 18 సీట్లు సాధిస్తేనే ప్రతిపక్ష హోదా వస్తుందని కూటమి ప్రభుత్వ వాదన. కేవలం 11 సీట్లు ఉన్న జగన్ మోహన్ రెడ్డికి ఆ హోదా కల్పించలేమని స్పీకర్ కార్యాలయం స్పష్టం చేసింది. అయితే ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో వేరే విపక్షం లేదని ఏకైక విపక్షం తమదే కాబట్టి కచ్చితంగా ప్రతిపక్ష హోదా ఇవ్వాల్సిందేనంటూ వైసీపీ పట్టుబడుతోంది. దీనిపై హైకోర్టులో కేసు విచారణ సాగుతోంది. తెలంగాణలో పదేళ్లపాటు తిరుగులేని శక్తిగా వెలిగిన బీఆర్ఎస్ నేడు అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కారు దిగి హస్తం గూటికి చేరేందుకు యత్నించారు.నియోజకవర్గాల అభివృద్ధి కోసమే అని వారు చెబుతున్నా, అది బహిరంగంగా జరుగుతున్న ఫిరాయింపులుగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లినప్పటికీ, అసెంబ్లీ స్పీకర్ ఇటీవల తీసుకున్న నిర్ణయం ఆపార్టీకి షాక్ ఇచ్చింది.

# తృణమూల్‌లో టార్గెట్ అభిషేక్



బెంగాల్ లో ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయ, సామాజిక పరిణామాలు వేగంగా మారిపోతున్నాయి. ముఖ్యమంత్రి సువేందు అధికారి అటు రాజకీయంగా, ఇటు పరిపాలనా పరంగా వేగంగా పట్టు సాధిస్తున్నారు. మరీ ముఖ్యంగా ప్రతిపక్ష తృణమూల్ కాంగ్రెస్ ని చెడుగుడు ఆడుకుంటు న్నారు. దీదీ మమత బెనర్జీ హయాంలో తీసుకున్న చాలా నిర్ణయాలను రద్దు చేసేశారు. వాటి స్థానంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న జాతీయవాద దృక్పథంతో వుండే నిర్ణయాలు తీసుకుంటున్నారు.ఇది ఇలా వుండగా? ముఖ్యమంత్రిగా మమతా బెనర్జీ చాలా సంవత్సరాలు బెంగాల్ ను పరిపాలించారు. బీజేపీ కార్యకర్తలే టార్గెట్ గా రాజకీయాలు చేస్తూ వచ్చారు. కానీ.. ఇప్పుడు బెంగాల్ లో మమతా బెనర్జీ అధికారంలో లేరు. సహజంగానే ఇప్పటి బీజేపీ ప్రభుత్వానికి మమతా బెనర్జీయే టార్గెట్ కావాలి. కానీ.. అలా కావడం లేదు. మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమూల్ కాంగ్రెస్ లో నెంబర్ 2 స్థానంలో వున్న అభిషేక్ బెనర్జీ టార్గెట్ అవుతున్నారు.ఏకంగా అభిషేక్ బెనర్జీపై దాడే జరిగింది. బీజేపీ నేతలందరకీ అభిషేక్ టార్గెట్ అయ్యారు.గత 15 ఏళు ్లగా తిరుగులేని ఆధిపత్యాన్ని చెలాయించిన ుఓఅ, 294 మంది సభ్యులు కలిగిన శాసనసభలో కేవలం 80 స్థానాలకు పరిమితమైపోగా, ఃఏఖ ఏకంగా 208 స్థానాలను గెలుచుకుని భారీ మెజారిటీని సొంతం చేసుకుంది. ఈ ఘోర పరాజయం తరువాత, ుఓఅ తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. పార్టీ శ్రేణులు చెల్లాచెదురవుతున్నాయి, నాయకులు పార్టీకి రాజీనామాలు కూడా చేస్తున్నారు.ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ దుస్థితికి ఏ రాజకీయ నాయకుడూ గానీ, ప్రజలు గానీ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీని నిందించడం లేదు; దానికి బదులుగా, ఆ ఆగ్రహమంతా ఆమె మేనల్లుడు, వారసుడైన అభిషేక్ బెనర్జీ వైపే మళ్లుతోంది. కోల్‌కతా ప్రజలలో అభిషేక్ బెనర్జీ పట్ల ఉన్న ఆగ్రహం ఏ ఒక్కసారిగానో ప్రజ్వరిల్లలేదు.అయితే.. దీని వెనుక ఓ కారణం వున్నట్లు అభిప్రాయాలున్నాయి. కాళీఘాట్‌లో ఉన్న ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసం అత్యంత నిరాడంబరమైందింగా వుండేది. అదే అభిషేక్ బెనర్జీ నివాసమైన "శాంతి నికేతన్" నిత్యం వైభవం, ఆడంబరాలకు ప్రతీకగా వుండేది.బారికేడ్లతో ఆ ప్రాంతాన్ని మూసేసేవారు. దీంతో ప్రజలకు కూడా తీవ్ర అసౌకర్యం కలిగేది. అంతేకాకుండా అభిషేక్ కాన్వాయ్ వెళ్లిన ప్రతీ సందర్భంలోనూ రోడ్లను చాలా సేపు మూసేసేవారు. దీంతో ప్రజలకు అభిషేక్ అంటే విరక్తి పుట్టింది. అభిషేక్ అంటేనే ఆడంబరాలు, అధికార దర్పం అని తెలిపోయింది.తాజాగా టీఎంసీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి అభిషేక్ బెనర్జీ సోనార్‌పూర్ వెళ్లారు. ఆ సమయంలో ఓ గుంపు ఆయన్ను చుట్టుముట్టింది. దొంగ దొంగ అంటూ నినాదాలు కూడా ఇచ్చారు.గుడ్లు, రాళ్లతో కూడా దాడికి దిగారు. అయితే.. దీనికి బీజేపీయే కారణమని టీఎంసీ చెబుతుంటే.. ఏళ్ల తరబడి సాగిన దుష్పరిపాలనపై ఆగ్రహంగానే స్థానికులే దాడికి దిగారని స్థానిక ప్రజలే పేర్కొంటున్నారు.పార్టీలో అభిషేక్ అంచెలంచెలుగా ఎదగలేదు. క్షేత్ర స్థాయి నుంచి రాజకీయంలోకి రాలేదు. అమాంతంగా పార్టీలో ఎదిగిపోయారు. ఏమాత్రం రాజకీయ అనుభవం లేకుండా వచ్చేసి, పార్టీలోని సీనియర్లకు ముచ్చెమటలు పట్టించారు. దీంతో సీనియర్లలో అసంతృప్తి రేగింది. 011 తర్వాత అభిషేక్ ప్రాముఖ్యత పెరగడం వల్లే?చివరికి 2017లో పార్టీని వీడిన?ముకుల్ రాయ్ వంటి సమర్థుడైన వ్యూహకర్త సైడ్ అయిపోయారు. అప్పటి టీఎంసీ నేత, ఇప్పటి ముఖ్యమంత్రి సువేందు విషయంలోనూ ఇదే జరిగింది.ఇక.. మరో అంశంలోనూ పార్టీలో, ప్రజల్లో, కేడర్ లో ఆగ్రహం వుంది. ఐ ప్యాక్ అనే సంస్థను తీసుకొచ్చింది అభిషేకే అని అంటారు. దీంతో కేడర్ చుట్టూ కాకుండా, దాని చుట్టూ రాజకీయాలు తిరిగాయి. క్షేత్రస్థాయి నాయకులను పక్కన పెట్టి, పార్టీ మొత్తాన్ని ఒక "కార్పొరేట్ తరహాలో హైజాక్" చేశారని ఆగ్రహం కూడా వుంది.

# ముగిసిన డీఎంకే, కాంగ్రెస్ బంధం



**చెన్నై :** రాజకీయాలు అంటే అవసరాలు మాత్రమే ఉంటాయి. ఆ సమయానికి అనుకూలంగా ఉన్న వాటితోనే రాజకీయ పార్టీలు స్నేహం కొనసాగిస్తాయి. ఒకసారి అవసరం తీరితే మీకు మీరే మాకు మేమే అన్నట్టుగా వ్యవహరిస్తూ ఉంటాయి. మన దేశ రాజకీయాలలో ఇది కొత్తది కాదు.ఇటీవల తమిళనాడు రాష్ట్రంలో ఎన్నికలు జరిగాయి. టీవీకే లార్జెస్ట్ పార్టీగా నిలిచింది. కాకపోతే అధికారాన్ని సొంతం చేసుకునే విధంగా ఆ పార్టీకి మెజారిటీ రాలేదు. దీంతో అనేక పార్టీల సపోర్ట్ తీసుకుంది. ఇందులో కాంగ్రెస్ కూడా ఉంది. కాంగ్రెస్ మొన్నటి దాకా డీఎంకేకు సపోర్ట్ చేసింది. డీఎంకే మెరుగైన స్థానాలు సాధించకపోవడం.. అన్నిటికంటే ముఖ్యంగా స్టాలిన్ కూడా ఓడిపోవడంతో ఆ పార్టీ పరిస్థితి దారుణంగా మారిపోయింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఒక్కసారిగా యూటర్న్ తీసుకుంది. మరో మాటకు తావు లేకుండా టీవీ కేకు సపోర్ట్ చేసింది. అంతేకాదు, రాహుల్ గాంధీ విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కూడా హాజరయ్యారు.ఇండియా కూటమిలో ఉంటూ డిఎంకె మిత్రభేదానికి పాల్పడింది. దీంతో అందరు ఊహించినట్టుగానే ఇండియాకుటమి నుంచి డీఎంకే బయటికి వస్తుందని అనుకున్నారు. ఇప్పుడు డీఎంకే అదే పని చేస్తోంది. ఈనెల 8న ఢిల్లీలో ప్రతిపక్ష కూటమి సమావేశం జరుగుతోంది. ఈ సమావేశంలో తాము పాల్గొనబోమని డిఎంకె గురువారం స్పష్టం చేసింది. దాని వెనక కారణాన్ని కూడా వెల్లడించింది. ఇండియా కూటమిలో కాంగ్రెస్ పార్టీ పాల్గొంటున్నది కాబట్టి.. తాము హాజరు అయ్యేది లేదని డీఎంకే స్పష్టం చేసింది.ఇండియా కూటమిలో అత్యంత బలమైన పార్టీ డిఎంకె. ఇటీవల తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయింది. ఆ తర్వాత టీవీ కేకు కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ ఇచ్చింది. దీంతో డిఎంకె ఒకింత అసంతృప్తిగా ఉంది. ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో డీఎంకే కూటమిలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసింది. ఐదు స్థానాలు సొంతం చేసుకుంది. మరోవైపు సమావేశానికి హాజరు కాకపోయినప్పటికీ.. మిగతా పార్టీలు వ్యక్తం చేసే దేశ సంక్షేమ అంశాలపై రాజీపడే ప్రసక్తి లేదని.. ఎప్పటి మాదిరిగా తమ గొంతును వినిపిస్తామని డిఎంకె వెల్లడించింది.. అయితే మరోసారి పార్లమెంటు ముందుకు డీ లిమిటేషన్ బిల్లు వస్తుందని వార్తలు వస్తున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బిజెపి సానుకూల ఫలితాలు సాధించిన నేపథ్యంలో.. ఈ బిల్ పాస్ అవడానికి అవకాశం ఉంది. టిఎంసి ఎంపీలు కూడా ఈ బిల్ ఆమోదం పొందడానికి సహకారం అందించే అవకాశం ఉందని సమాచారం. డీఎంకే కూడా సపోర్ట్ చేస్తుందని తెలుస్తోంది. అలాంటప్పుడు ఇండియా కూటమి ఏం చేస్తుందో చూడాల్సి ఉంది.

# నేల, గాలి, నీటి సంరక్షకుడు కేసీఆర్

నాగరికత నదీ తీరప్రాంతాల్లోనే మొదలైంది. పర్యావరణం, నీరు వేర్వేరు కావు. నీరు ఉన్నచోటే సకల జీవరాశులు బతకగలుగుతాయి. పర్యావరణ పరిరక్షణ అంటే నీటి సంరక్షణ. అదే ఇపుడు అత్యంత కీలకమైనది. పాలకుడు పర్యావరణ పరిరక్షకుడు కావాలి. నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, ఆహార ఉత్పత్తి బాధ్యతలపై చాలా ప్రభుత్వాలు చోద్యం చూస్తున్నాయి. తెలంగాణ ఉద్యమ ప్రస్థానంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మారుమూల ఆదివాసీ గూడేల నుంచి రాష్ట్రంలో వేగవంతమైన అభివృద్ధికి నోచుకొనే ప్రదేశాలను కాలుకు బలపం కట్టుకొని తిరిగారు. ప్రజలకు కావలసిన కనీస అవసరాలు, పర్యావరణ పరిరక్షణకు అవసరమయ్యే అంశాల మీద విస్తృత అధ్యయనం జరిపారు. అనంతరం ఆయా అంశాలపై ప్రత్యక్ష కార్యాచరణ, సామాజిక అభివృద్ధిపై భవిష్యత్తులో రాష్ట్రంలో చేపట్టాల్సిన కార్యక్రమాల మీద పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకున్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి రోజుల్లోనే పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయ భూమి, కలుషితమవుతున్న నేల, నీరు, గాలి, వాతావరణ మార్పుల వల్ల పెనుసవాళ్లు ఏర్పడవచ్చునని కేసీఆర్ ముందుగానే పసిగట్టారు. ముఖ్యంగా గ్రీన్‌హౌస్ వాయువుల ఉద్గారాల వల్ల ప్రపంచ ఉష్ణోగ్రతలు 1.5 డిగ్రీల సెల్సియస్ పెరగటం, ఎల్ నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో ఎదురయ్యే ముప్పు, నీటి అవసరాలు, సుస్థిర ఆహార ఉత్పత్తికి విఘాతం కలిగిస్తాయని గుర్తించారు. రూ.5,349 కోట్లతో మిషన్ కాకతీయ ద్వారా రాష్ట్రంలోని ఎన్నో చెరువులను పునరుద్ధరించారు. చెరువుల్లో పేరుకుపోయిన మట్టిని తీసి పంట పొలాల్లో చల్లటం ద్వారా నేల సారవంతానికి తపనపడి, గ్రామీణ వ్యవసాయాన్ని పటిష్టపరిచారు. 8.93 టీఎంసీల సామర్థ్యంతో 15.05 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు కృషిచేశారు. ప్రజలు పీల్చే గాలి, తాగే నీళ్లు, తినే ఆహారం స్వచ్ఛంగా ఉండాలంటే నేలలు ఆరోగ్యంగా ఉండవలసిన అవసరాన్ని కేసీఆర్ గ్రహించారు. అనుకున్నదే తడవుగా రాష్ట్రవ్యాప్తంగా హరితహారం కార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కేసీఆర్ చేపట్టిన ఈ మహత్కార్యంతో దేశంలో పలు పెద్ద రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో పచ్చదనం రికార్డుస్థాయికి పెరిగింది. 2015లో 19,854 చదరపు కిలోమీటర్లు ఉన్న అటవీ విస్తీర్ణం 2023 నాటికి 21,214 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. 2019 నుంచి 2021 వరకు రెండేండ్లలో అటవీ విస్తీర్ణం ఏకంగా 632 చదరపు కిలోమీటర్ల మేరకు విస్తరించింది. పల్లె ప్రకృతి వనాలు, పట్టణ ప్రకృతి వనాలు, ఎవెన్యూ ప్లాంటేషన్, అటవీ పునరుద్ధరణ వంటి కార్యక్రమాలతో విస్తీర్ణం పెరిగింది. సహజ వనరుల నిర్వహణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించటం, వ్యవసాయ యాంత్రీకరణకు కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల కాలంలో రూ.963.26 కోట్లతో 6.66 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూర్చారు. పండ్ల తోటల పెంపకం, పట్టణ ప్రాంతాలకు దగ్గరగా ఉండే గ్రామీణ ప్రాంతాల్లో కూంగాయల సాగుకు పాలీహౌస్‌ల నిర్మాణానికి రూ.1,847.10 కోట్ల సబ్సిడీతో 7.79 లక్షల ఎకరాల్లో సూక్ష్మ సేద్య సాగుకు ప్రోత్సాహకాలు అందించారు. పంట కోత అనంతరం యజమాన్య పద్ధతుల్లో భాగంగా మార్కెట్ యార్డుల అభివృద్ధి, చేతికొచ్చిన పంట నష్టపోకుండా దాచుకోవటానికి వీలుగా గోడౌన్ల నిర్మాణం చేపట్టారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన కొత్తలో గోడౌన్ల సామర్థ్యం 39.01 లక్షల మెట్రిక్ టన్నులు కాగా 2023–24 నాటికి 73.82 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసుకునే విధంగా కొత్త గోడౌన్లు నిర్మించారు. రాష్ట్రంలో వంటనూనెల ఉత్పత్తి పెంచాలని కేసీఆర్ ఎంతగానో తపనపడ్డారు. తక్కువ భూమిలో ఎక్కువ వంట నూనె ఉత్పత్తి పామాయిల్ ద్వారానే సాధ్యమని ఐదేండ్ల క్రితమే గ్రహించి, కార్యాచరణను అమలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణ వాతావరణంలో తేమ శాతం పెరుగుతుందని, తద్వారా సంప్రదాయేతర పంట పామాయిల్ సాగు చేపడితే ప్రయోజనాలు ఎక్కువగా ఉంటాయని తలచారు. అందుకు అనుగుణంగా రాష్ట్రంలో పామాయిల్ సాగు విస్తృతంగా చేపట్టేందుకు నిర్ణయించారు. పలు జిల్లాల్లోని రైతులను ఒప్పించి పంట మార్పిడికి, ముఖ్యంగా వంటనూనె ఉత్పత్తి, పంట విస్తీర్ణం పెంచటానికి ఎంతో కృషి చేశారు. ఒకప్పుడు ఎక్కడో కోస్తాంధ్ర ప్రాంతాల్లో పెరిగే పామాయిల్ పంట ఈ రోజు మారుమూల తెలంగాణ పల్లెల్లో చూస్తున్నామంటే అది కేసీఆర్ ముందుచూపు వల్లనేనని చెప్పకతప్పదు. మనదేశం దిగుమతి చేసుకుంటున్న ప్రధాన వ్యవసాయ ఉత్పత్తుల్లో మొదటిదైన వంటనూనె ఉత్పత్తిని రాష్ట్రస్థాయిలో పెంచి విదేశీ మారకద్రవ్య వినియోగాన్ని తగ్గించారు. వీటన్నింటి వల్లనే నేల, గాలి, నీటి సంరక్షకుడు, అసలైన ప్రజారక్షకుడు కేసీఆర్ అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

# బస్ షెల్టర్ లేక ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు







**పట్టించుకోని అధికారులు**

**ఇంజన్ బౌలి బస్టాప్‌లో షెడ్ తొలగించి చాల కాలంమైన మళ్లీ ఏర్పాటు చేయకపోవడంపై ప్రజల ఆగ్రహం**

**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట, ప్రతినిధి శైలేష్ కుమార్** ఫలక్‌నుమా ఇంజన్ బౌలి ప్రోగ్రెస్ స్కూల్ సమీపంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ముందు ఉన్న బస్టాప్ షెల్టర్ ను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించి చాలా నెలలు గడిచినా, ఇప్పటి వరకు కొత్త షెడ్డు ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎండకు నీడ లేక, వర్షం పడితే ప్రయాణికులు తడిసి బస్సుల కోసం గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది. వృద్ధులు, మహిళలు, వికలాంగులు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు కూర్చునేందుకు కనీస సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారు. రాత్రి సమయాల్లో లైటింగ్ కూడా లేకపోవడంతో భద్రతా సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని ప్రయాణికులు వాపోతున్నారు. ఉచిత మహిళా బస్సు పథకం వల్ల ఈ బస్టాప్‌లో రద్దీ పెరిగింది. కాబట్టి వెంటనే కొత్త షెడ్డును, కూర్చునే బెంచీలు, లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు. నెలల తరబడి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి శాశ్వత షెడ్డు నిర్మాణం చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# మన తొలివెలుగు పత్రిక కథనంతో
# కదిలిన అధికార యంత్రాంగం




**పత్రికలో వచ్చిన కథనంతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు**

**పూర్తిస్థాయిలో రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్**

**మన తొలివెలుగు కథనం పట్ల స్థానికులు హర్షం**




**మన తొలివెలుగు ఎఫెక్ట్**

**మన తొలివెలుగు, చాంద్రాయణగుట్ట ప్రతినిధి శైలేష్ కుమార్ :** పాతబస్తీ ఛత్రినక చౌరస్తా నుండి ఉప్పుగూడ వెళ్ళే రహదారిలో గత కొన్ని నెలలుగా కొనసాగుతున్న రోడ్డు మరమ్మతు పనుల వల్ల ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులపై మన తొలివెలుగు పత్రికలో కథనం ప్రచురించింది. ప్రధాన రహదారిపై నెలల తరబడి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయని గుంతలు, రాళు ,, మట్టి, దుమ్ము, ధూళీ, పేరుకుపోయిన బురద వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమస్యను అధికారుల ముందు ఉంచింది. దీంతో అధికారులు వెంటనే స్పందించారు. రోడ్డుపై పేరుకున్న మట్టికుప్పలు, రాళ్ళని, తొలగించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులు కాంట్రాక్టర్స్ కి ఆదేశాలు జారీ చేశారు. అయితే పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్ తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టడంతో వాహనదారులకు కొంత మేరకు ఇబ్బందులు తగ్గినా.. వెంటనే భూగర్భ డ్రైనేజీ పనులు పూర్తి చేసి రోడ్డును పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రకృతి మన జీవితంలో భాగం - దానిని కాపాడుకుందాం

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మన భవిష్యత్తు భద్రంగా ఉంటుందని, అకాల వర్షాలు, తీవ్రమైన వేడిగాలులు ప్రకృతి విధ్వంసానికి సంకేతాలని జల్ పల్లి మున్సిపాలిటీ డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు అన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 65వ వార్డులోని జల్ పల్లి ప్రభుత్వ స్కూల్ లో డిప్యూటీ కమిషనర్ వెంకట్రావు మొక్కలు నాటి నీరు పోశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగానే కాకుండా సమయం కుదిరినప్పుడల్లా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. మానవ మనుగడకు మొక్కలు ఎంతో అవసరమన్నారు. మొక్కలు మనకు ఆహారం, గాలి, నీరు మంచి వాతావరణాన్ని అందిస్తాయన్నారు. మొక్కలు మనకెంతో మేలు చేస్తాయన్నారు. మనం తినే ఆహారం, పీల్చే గాలి, మన ఆరోగ్యం, ఆనందం, శ్రేయస్సు కోసం ప్రకృతిపై ఆధారపడి ఉంటామన్నారు. ప్రకృతి మన జీవనానికి ఎంతో అవసరం. మొక్కలు జంతువులు , ఇతర జీవులు పర్యావరణ వ్యవస్థలో ముఖ్యమైన భాగాలు. వాటిని రక్షించడం ద్వారా మనం పర్యావరణ వ్యవస్థ సమతుల్యతను




కాపాడుకోవచ్చు అన్నారు. పర్యావరణం మనిషి మనుగడకు ఎంతో అవసరం. మనం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. కానీ మనం చేతులారా వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్నామని నీరు, భూమి, గాలి అన్నీ కాలుష్యంగా మారి అనేక రోగాల బారిన పడుతున్నామన్నారు. ఈ కాలుష్య సమస్యల నుండి వాతావరణాన్ని కాపాడడం తన బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలి. ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని తగ్గించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సూపర్వైజర్ కుమార్, పారిశుద్ధ్య కార్మికులు జనార్దన్, లలిత, అరుణ, శాంత, ఆటో డ్రైవర్ సిహెచ్ .నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంకై నిరంతరం కృషి
## మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్

**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని జగద్గిరిగుట్ట డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలో జగద్గిరినగర్ లో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలు తెలుసుకోవడానికి బస్తీ ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం జగన్ మాట్లాడుతూ.. తాను అధికారంలో ఉన్న లేకున్నా నిరంతరం డివిజన్ ప్రజలతో కలిసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. తాను కార్పొరేటర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తు చేశారు. జగద్గిరినగర్. యుజీడీ సీసీ రోడ్లు తదితర మౌలిక వసతుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేశానని తెలిపారు.



జగద్గిరినగర్ లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షులు బొగ్గుల సురేష్, గణేష్, యాదగిరి నరసింహారెడ్డి, సతీష్, ప్రభాకర్, పద్మనాభం, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## కీసరి అంజయ్యకు ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు**



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** మంఖల్ లో దివంగత కీసరి అంజయ్య మృతిపట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె అంజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సతీమణి పుష్పమ్మ ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అంజయ్య అన్న కుమారుడు తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సామెల్ రాజ్, రాజు, ప్రణయ్ కుటుంబ సభ్యులు, కుమార్తెలు పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ నాయకులు వెంకటరాజ్ రెడ్డి, వెంకటేష్, నాసరఖాన్ సుధాకర్ గౌడ్, కుమార్ సాగర్, శ్రీకాంత్ సాగర్, ప్రవీణ్, అన్వేష్, జోసెఫ్ విష్ణు తదితరులు హాజరై అంజయ్య కి ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రకృతి మన జీవితంలో భాగం

**దానిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత**



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** ప్రకృతిని మనం రక్షిస్తే, అది మనల్ని రక్షిస్తుంది. ప్రకృతిని కాపాడుకోవడం అంటే మన భవిష్యత్తు తరాలకు ప్రాణవాయువును, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే. జూన్ 5న మాత్రమే కాకుండా, ప్రతిరోజూ పర్యావరణ పరిరక్షణను ఒక బాధ్యతగా భావించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ సూచనలు ఆదేశాల మేరకు 12 సంవత్సరాల మోదీ ప్రభుత్వ విజయోత్సవాల, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మీర్ పేట్ డివిజన్ లోని మంత్రాల చెరువు దగ్గర మీర్ పేట్ అధ్యక్షుడు తులసి ముకేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో "ఏక్ పెడ్ మా కే నామ్" వృక్షారోపణ, మొక్కలు నాటే కార్యక్రమం, స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వారు విచ్చేసారు. మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మహిపాల్ రెడ్డి, అందెల శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్రధాని నరేంద్ర మోదీ 12 సంవత్సరాల ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా మోదీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కని నాటాలని కోరారు. ప్రకృతి మన జీవితంలో భాగమని, దానిని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని తెలిపారు. ప్రకృతి మానవుడికి అవినాభావ సంబంధం ఉందన్నారు. మనిషి ప్రకృతిలో పుట్టి, ప్రకృతిలోనే పెరుగుతాడు. శ్వాసించే గాలి, తాగే నీరు, తినే ఆహారం అన్నీ ప్రకృతి ప్రసాదించినవే. అయితే, నేటి ఆధునిక కాలంలో స్వార్థం కోసం ప్రకృతిని, పర్యావరణాన్ని నాశనం చేయడం ఆందోళన కలిగిస్తోందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని ప్రతి ఒక్కరుకూడా వీలైనప్పుడల్లా చెట్లని నటి మన ప్రకృతిని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ గుప్తా , రాష్ట్ర నాయకులు శంకర్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి , జిల్లా నాయకులు మల్లారెడ్డి , కార్యదర్శులు విజయ్ లక్ష్మి రాజు , నీలా రవి నాయక్ , ప్రశాంతి హిల్స్ అధ్యక్షుడు బిక్షపతి చారి, నాదర్ గూల్ డివిజన్ అధ్యక్షుడు వీర కర్ణా రెడ్డి, అన్ని డివిజన్లలోని మాజీ అధ్యక్షులు, మాజీ ప్రజా పతినిదులు, జనరల్ సెక్రటరీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడుకోవడానికి బయటకు వెళ్లిన విద్యార్థి అదృశ్యం

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** ఆడుకోవడానికి ఇంటి నుంచి బయటకు వెళ్లిన ఓ విద్యార్థి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో నివాసం ఉంటున్న దీపక్ (13) విద్యార్థి వేసవి సెలవుల కారణంగా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ నెల 3న ఉదయం సుమారు 8 గంటలకు సింగానియా కంపెనీలో తల్లి వీరమని పనికి వెళ్లింది, ఆ సమయంలో ఆమె చిన్న కుమార్తె



రూపా, ఆమె కుమారులు ఆనంద్, దీపక్ ఇంట్లో ఉన్నారు. అదే రోజు రాత్రి సుమారు 8 గంటలకు ఇంటికి తిరిగి రాగా, ఆమె చిన్న కుమారుడు దీపక్ ఇంట్లో లేడు. దీంతో ఆమె తన కుమార్తెను, పెద్ద కుమారుడిని విచారించగా, దీపక్ ఆడుకోవడానికి బయటకు వెళ్లి తిరిగి రాలేదని వారు తెలిపారు. 2 నెలల క్రితం, దీపక్ ఆడుకోవడానికి బయటకు వెళ్లి రాత్రి సుమారు 11 గంటలకు ఇంటికి తిరిగి వచ్చాడు. తల్లి తన కుమారుడు వస్తాడని ఎదురుచూసింది. మరుసటి రోజు కూడా ఇంటికి రాలేదు. తన కుమారుడి కోసం చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువుల ఇళ్లలో వెతికారు, కానీ అతని ఆచూకీ లభించలేదు. ఆందోళన చెందిన తల్లి పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కాలం కలిసొచ్చేనా..?

### వారం రోజుల్లో వానకాలం ప్రారంభం
### రైతుభరోసాపై రైతుల ఆశలు గల్లంతు
### పంటల అమ్మకానికి పడిగాపులు



**ఆదిలాబాద్ :** వానకాలం సీజన్ మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది. రైతులు భూములు సిద్ధం చేసి విత్తనాలు నాటేందుకు ఎదురు చూస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో గతేడాది వానకాలం రైతులకు కలిసిరాకపోవడంతో ఈ ఏడాది ఆశలు పెట్టుకున్నారు. జిల్లాలో ఏటా వానకాలంలో 5.40 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయి. నల్లరేగడి భూములు, అధిక వర్షపాతం కారణంగా పత్తిని ఎక్కువగా సాగు చేస్తారు. దా దాపు 4 లక్షల ఎకరాల్లో పండిస్తారు. సోయా, కంది, మక్క పంటలు వేస్తారు గతేడాది ఆగస్టు లో కురిసిన భారీ వర్షాల వల్ల చేతికొచ్చిన సో యా, పత్తి పంటలు నష్టపోవాల్సి వచ్చింది. పం ట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల సాయం అందిస్తామని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్ర కటించినా పరిహారం అందలేదు. పత్తి దిగుబడు లు సగానికి పడిపోగా సోయా రంగుమారడంతో ప్రభుత్వం నాణ్యత పేరిట కొనుగోలు చేయకపోగా ప్రైవేటులో విక్రయించి నష్టపోయారు. పత్తి కొనుగోళ్లలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) నిబంధనలు విధించడంతో మద్దతు ధరకు విక్రయించుకోలేని దుస్థితి నెలకొన్నది.

**పెట్టుబడి కోసం తిప్పలు**

ప్రభుత్వం యాసంగిలో రైతుభరోసాను కేవలం రెండెకరాలకు విడతలవారీగా పంపిణీ చేసింది. 40 రోజుల్లో నిధులు పంపిణీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. గడువు ముగిసినా డబ్బులు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదు. గతంలో రెండు పంటల రైతుభరోసాతోపాటు ఈ ఏడాది యాసంగి డబ్బులు పంపిణీ కాకపోవడంతో రైతులు వానకాలం రైతుభరోసాపై ఆశలు వదులుకున్నారు. యాసంగిలో శనగ కొనుగోళ్లను ప్రభుత్వం సగంలో నిలిపివేయగా.. జిల్లాలో జొన్నల విక్రయించడానికి మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. సీజన్ వచ్చినా తాము జొన్నలు అమ్ముడు పోక ఇంకా మార్కెట్‌లోనే ఉండాల్సి వస్తున్నదని రైతులు అంటున్నారు. రైతుభరోసా రాక, కొనుగోళ్లలో జాప్యం కారణంగా పెట్టుబడి కోసం తిప్పలు పడాల్సి వస్తున్నదని రైతులు అంటున్నారు. నల్లరేగడి భూములు అధికంగా ఉండడంతో రెండు, మూడు వర్షాలు పడి భూములు తడిసిన తర్వాత రైతులు పత్తి విత్తనాలు వేస్తారు. వర్షాలు ఆలస్యంగా కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో రైతులు సాగుపై ఆందోళన చెందుతున్నారు. ఏటా మే చివరి వారంలో విత్తనాలు కొనుగోలు చేస్తారని, ప్రస్తుతం చేతిలో డబ్బులు లేకపోవడంతో జూన్ వచ్చినా విత్తనాలు సరిగా కొనుగోలు చేయడం లేదని వ్యాపారులు అంటున్నారు.

**ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే ఇబ్బందులు**

వ్యవసాయ రంగాన్ని ప్రభు త్వం ఏ మాత్రం పట్టిం చుకోవడం లేదు. రైతు భరోసా నామ్‌కే వాస్తేగా మారింది. యాసంగి రైతుభరోసా 40 రోజుల్లో పూర్తి చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించినా.. రెండెకరాలకు మాత్రమే ఇచ్చి మర్చి పోయారు. వానకాలం రైతు భరోసా ఊసేలే దు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. పంట లు నష్టపోయిన రైతులకు పరిహారం అందడం లేదు. గతంలో ఫసల్ బీమా పథకాన్ని అమలు చే స్తామని ప్రీమియం ప్రభుత్వం చెల్లిస్తున్నదని మం త్రులు ప్రకటించినా ప్రయోజనం లేదు. రైతులు కష్టపడి పండించిన పంటలకు మద్దతు ధర లభిం చడం లేదు. మార్క్‌ఫెడ్ కేంద్రాల్లో జొన్న పంటల ను అమ్మడానికి రైతులు రోజులుగా ఎదురుచూస్తు న్నారు. మక్క, జొన్న పంటను విక్రయించిన రైతు లు డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు పంటల సాగుపై ఆందోళన చెందుతున్నారు

# పోలవరం బ్యాక్వాటర్
# భద్రాద్రి జిల్లాకు ముప్పు



**భద్రాద్రి కొత్తగూడెం :** పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ వల్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ముప్పు ఉంటుందని, అక్కడ ప్రజల్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని రాష్ట్ర బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పోలవరం ప్రాజెక్టు అథారిటీ బృందానికి(పీపీఏ) లేఖ రాశారు. రెండు రోజులుగా పీపీఏ బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో నిర్వహిస్తున్న ముంపు సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని హరీశ్‌రావు కోరారు. ఆ లేఖను గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని సారపాక ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో పీపీఏ బృందం సభ్యులకు స్థానిక భద్రాచలం, పినపాక నియోజకవర్గాల బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఇప్పటికే చాలా సంస్థలు సర్వేలు చేసి రెండు నియోజకవర్గాల్లో 36 గ్రామాలు ముంపునకు గురవుతాయని వెల్లడించాయని, ముంపు గ్రామాల బాధితులకు తక్షణమే పరిహారం అందజేయాలని, ఏటా వచ్చే వరదల వల్ల భద్రాచలం ప్రాంతంలోని ఆయా గ్రామాల ప్రజలు ఇప్పటికే నష్టపోతున్నారని, గోదావరి కరకట్టల ఎత్తు పెంచి ముంపు నుంచి ప్రజలను కాపాడాలని, తూతూమంత్రంగా సర్వే చేయకుండా సర్వే చేసిన రిపోర్టును ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు. 2022లో బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన భద్రాచలం ముంపు బాధితులు దాదాపు లక్ష మందికి తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో తరచూ నీటమునిగిపోతున్న 2వేల కుటుంబాలకు పరిహారం ఇవ్వడంతోపాటు ప్రత్యేక వసతి కల్పించాలన్నారు. రెండు ప్రాంతాల్లో భూములు కోల్పోతున్న రైతులకు కూడా పరిహారం అందించాలన్నారు. ఇందుకోసం భద్రాచలంలో బ్యాక్‌వాటర్‌కు సంబంధించిన అధికారి కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి ఏటా వచ్చే వరదల బ్యాక్‌వాటర్ వల్లనే భద్రాచలం, బూర్గంపాడు, సారపాక, అశ్వాపురం, దుమ్ముగూడెం ప్రాంతాలు చాలా తొందరగా నీటమునిగి పోతున్నాయన్నారు. గతంలో కూడా ఇలాంటి సర్వేలు చేయడం వల్ల అప్పటి ఖమ్మంజిల్లాలో ఉన్న ఏడు మండలాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పటికీ వారికి పరిహారం రాక నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. హరీశ్‌రావు రాసి పంపిన వినతిపత్రాన్ని కమిటీ సభ్యులకు అందజేసిన వారిలో భద్రాచలం, బూర్గంపాడు, అశ్వాపురం మండలాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మానె రామకృష్ణ, గోపిరెడ్డి రమణారెడ్డి, బిక్కసాని శ్రీను, సిరిపురం స్వప్న, మెండుగా లక్ష్మీనారాయణరెడ్డి, దారం కృష్ణారెడ్డి, పాటి అశోక్, భూక్యా కృష్ణ, సాంబ, వంశీ, జగదీశ్, సొసైటీ చైర్మన్లు, ఇతర నాయకులు ఉన్నారు

# పచ్చిరొట్ట ఎరువులతో బహుళ ప్రయోజనాలు
## ఏదులాపురం సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ నాయక్



**ఖమ్మం :** పచ్చిరొట్ట ఎరువులతో సాగు రైతులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయని ఏదులాపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జరుపుల లక్ష్మణ్ నాయక్ తెలిపారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సహకార సంఘం కార్యాలయం ఆవరణలో సాగు రైతులకు పచ్చి రొట్ట ఎరువుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి హాజరైన చైర్మన్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఉమా నాగేష్, ఇతర పాలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులతో కలిసి ఎరువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. భూమిలో సారాన్ని పెంచేందుకు రసాయనక ఎరువుల వాడకం తగ్గించేందుకు పచ్చిరొట్ట ఎరువులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. తద్వారా రైతులకు పెట్టుబడి భారం తగ్గి పంట దిగుబడులు పెరగడానికి అవకాశం ఉంటుందన్నారు. రైతులు ఈ విషయాన్ని గమనించి పచ్చి రొట్టె ఎరువులు కొనుగోలు చేసి భూములలో వేసుకోవాలని ఆయన సూచించారు. వేసవికాలం ముగిసిన తర్వాత పంట వ్యర్థాలను పంట పొలాల్లో కాల్చివేయొద్దని తద్వారా పర్యావరణం దెబ్బతినడంతో పాటు భూసారం గణనీయంగా తగ్గిపోతుందన్నారు. సాగు రైతులకు తమ సొసైటీ ద్వారా పంట రుణాలు అందించడంతో పాటు విత్తనాలు, ఎరువులు పంపిణీ చేయడం జరుగుతుందని సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. భూమిలో తేమ శాతాన్ని గమనించి పత్తి ఇతర విత్తనాలను నాటుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి కావ్య, పాలకవర్గ సభ్యులు మద్ది కళింగారెడ్డి, మట్టా శ్రీకాంత్, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 7న శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం



**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** శ్రీ అన్నమాచార్య సంగీత నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో, ప్రముఖ గాయకుడు, ఆధ్యాత్మిక వేత్త అన్నమయ్య పవన్ ప్రత్యక్ష నిర్వహణలో ఈ నెల 7న కొంపల్లిలోని హమ్స్ తాన్స్ కన్వెన్షన్ లో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమలలో నిర్వహించే వైఖానస ఆగమ సంప్రదాయ పద్ధతిని అనుసరించి ఈ మహోత్సవాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమల వేద పండితులు, అన్నమయ్య వంశీయులు పాల్గొని ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అన్నమయ్య పవన్ శిష్య బృందానికి చెందిన సుమారు వెయ్యి మంది గాయకులు కలిసి అన్నమయ్య సంకీర్తన “సకల బలంబులు నీవే” ను సహస్ర గళ బృందగానంగా ఆలపించనున్నారు. అలాగే “భజ గోవిందం” భగవన్నామ సంకీర్తన కార్యక్రమం భక్తులకు ప్రత్యేక ఆధ్యాత్మిక అనుభూతిని అందించనుంది. ఆధ్యాత్మికత, సంగీతం, సాంస్కృతిక సంప్రదాయాల సమ్మేళనంగా నిర్వహించనున్న ఈ మహోత్సవానికి భక్తులు, సంగీతాభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి సంబంధించిన వివరాల కోసం 9866695051, 7331126051, 7331127051, 7981052851 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్రకృతిని పరిరక్షిద్దాం
### లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిక్షపతి యాదవ్



**మన తొలివెలుగు, కుత్బుల్లాపూర్ ప్రతినిధి టీ. రమేష్ :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని లుక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిక్షపతి యాదవ్ పిలుపునిచ్చారు. ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. ఐక్య రాజ్య సమితి 1974లో ఈ దినోత్సవాన్ని ప్రకటించినప్పటి నుంచి పర్యావరణ సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత లభించిందన్నారు. ప్రకృతి మానవాళి మనుగడకు మూలాధారమని, గాలి, నీరు, నేల వంటి సహజ వనరులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, అటవీ నిర్మూలన, గ్లోబల్ వార్మింగ్ కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ సంరక్షణ చట్టం--1980, పర్యావరణ పరిరక్షణ చట్టం--1986, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ సవరణ నియమాలు--2021 వంటి చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ, వాటి విజయవంతమైన అమలుకు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని అన్నారు. భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించాలంటే నీరు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటి సహజ వనరులను పొదుపుగా వినియోగించాలని సూచించారు. ఒకసారి ఉపయోగించే ప్లాస్టిక్ వస్తువులను పూర్తిగా నిరోధించడం, మొక్కలు నాటడం, వర్షపు నీటి సంరక్షణ, నీటి పొదుపు, వన్యప్రాణుల రక్షణ మరియు పరిసరాల పరిశుభ్రతకు ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరారు.పర్యావరణ పరిరక్షణలో ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజలు సమిష్టిగా పనిచేసినప్పుడే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని బిక్షపతి యాదవ్ అన్నారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించి “ప్లాస్టిక్ రహిత -- పచ్చదన భారతం” నిర్మాణానికి సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం
### మాజీ వైస్ ఎంపీపీ, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి
### గెలుపొందిన విజేతలకు వెంకట్రామిరెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లారెడ్డి చేతుల మీదుగా బహుమతుల ప్రధాన





**మన తొలివెలుగు, జోగులాంబ గద్వాల జిల్లా బ్యూరో ప్రతినిధి గద్దం సుధాకర్** క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర దారుఢ్యానికి ఎంతో దోహదం చేస్తాయని జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, నాగర్ దొడ్డి గ్రామ సర్పంచ్ కొత్త మాలే మల్లారెడ్డి అన్నారు. ధరూర్ మండలం నాగర్ దొడ్డి గ్రామ స్థాయి యూత్ క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలోని యువకులు క్రీడా పోటీలలో నైపుణ్యం పొంది జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో అనేక విజయాలు సాధించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ లో నాగర్ దొడ్డి యువకులు ప్రతిభ కనబరిచారని కొనియాడారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తాను ఎప్పుడు సాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు నగదు పురస్కారాలను అందజేశారు. మొదటి బహుమతి చాకలి సురేష్ టీమ్ కు సభ్యులకు ? 5016/- లను నాగర్ దొడ్డి సర్పంచ్ కొత్తమాలే మల్లారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. రెండవ బహుమతిని చాకలి నరేందర్ టీమ్ కు ? 3016/-లను కొత్తమాలే శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. మూడో బహుమతి బోయ లాలు టీమ్ కు ? 1016/- లను వార్డు సభ్యులు చాకలి శివన్న, చిన్నపాటి సత్తన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగం నాగరాజు, గాడుదల మునీంద్ర, వెంకటేష్, కొండాపురం ఈరన్న, గోవిందు, సత్య, రాము, చాకలి నర్సింహులు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

### భారత్‌లో కొత్త టాక్సీ సర్వీస్ - ప్రత్యేకతలివే!





వియత్నాంకు చెందిన మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్.. గ్రీన్ ఎస్ఎమ్, భారతదేశంలో గ్రీన్ ఎస్ఎమ్ లిమో టాక్సీ సర్వీస్‌ను అధికారికంగా ప్రారంభించింది. ప్రస్తుతం ఈ సర్వీస్ కేవలం ఢిల్లీలో మాత్రమే అందుబాటులో ఉంది. తరువాత దశలవారీగా దేశం మొత్తం విస్తరించనుంది. గ్రీన్ ఎస్ఎమ్ కంపెనీ తన సేవలను వియత్నాం దేశంలో మాత్రమే కాకుండా.. లావోస్, ఫిలిప్పీన్స్, ఇండోనేషియాలలో కూడా విస్తరించింది. ఇప్పుడు భారతదేశంలో అడుగుపెట్టింది. సురక్షితమైన, నమ్మకమైన, అధిక నాణ్యత గల మొబిలిటీ ఎంపికను అందించడంతో పాటు.. డ్రైవర్లకు స్థానిక ఉపాధి అవకాశాలను కూడా కల్పించడమే తమ లక్ష్యమని కంపెనీ చెబుతోంది. గ్రీన్ ఎస్ఎమ్ లిమో అనేది.. ప్రయాణీకుల రవాణా కోసం అభివృద్ధి చేసిన ఏడు సీట్ల ఎలక్ట్రిక్ కారు. ఈ కార్లలో ప్రయాణికుల కోసం త్రాగునీరు, వెట్ టిష్యూలు, ఇతర ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల భద్రత కోసం సంస్థ.. తమ వాహనాలలో 'సెక్యూర్–టు–సేఫ్' భద్రతా వ్యవస్థను అమర్చినట్లు వెల్లడించింది. గ్రీన్ ఎస్ఎమ్ లిమోలో కెమెరాలు, ఏఐ బేస్డ్ ఫీచర్స్ మాత్రమే కాకుండా.. డ్రైవర్లు, ప్రయాణీకులిద్దరి కోసం ఎమర్జెన్సీ సపోర్ట్ బటన్స్ ఉంటాయి. కాగా.. కంపెనీ తమ డ్రైవర్లకు ఎలక్ట్రిక్ వాహన నిర్వహణ, రహదారి భద్రత, కస్టమర్ సర్వీస్‌లో శిక్షణ ఇస్తామని కూడా పేర్కొంది. భారతదేశంలోని వినియోగదారులు యాప్ స్టోర్, గూగుల్ ప్లే రెండింటిలోనూ లభించే గ్రీన్ ఎస్ఎమ్ యాప్ ద్వారా గ్రీన్ ఎస్ఎమ్ లిమో రైడ్‌ను బుక్ చేసుకోవచ్చు.

### రూ.6,000 కోట్ల డీల్
### ఐనాక్స్ క్లీన్ చేతికి వేనా ఎనర్జీ



**న్యూఢిల్లీ:** ప్రయివేట్ రంగ కంపెనీ ఐనాక్స్ క్లీన్ ఎనర్జీ తాజాగా వేనా ఎనర్జీ ఇండియా కొనుగోలుకి ఒప్పందం కుదుర్చుకుంది. తద్వారా 6 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను సొంతం చేసుకోనుంది. సంబంధిత వర్గాల అంచనా ప్రకారం ఒప్పందం విలువ రూ. 6,000 కోట్లుకాగా.. వేనా ప్రస్తుతం 1.2 గిగావాట్ల నిర్వహణలోని ఇంధన ఆస్తులతోపాటు.. త్వరలో ప్రారంభంకానున్న చివరి దశ అభివృద్ధిలోని 1.8 గిగావాట్ల ప్రాజెక్టులను కలిగి ఉంది. వీటికి జతగా మరో 3 గిగావాట్ల అభివృద్ధి దశ ప్రాజెక్టులు సైతం ఉన్నట్లు ఐనాక్స్ క్లీన్ వెల్లడించింది. అంతేకాకుండా విద్యుత్ కొనుగోలుకి సోలార్ ఎస్ఈసీఐ, గుజరాత్ ఉర్జా వికాస్ నిగమ్ తదితర వా ణిజ్య, పారిశ్రామిక క్లయింట్లుసహా.. ప్రభుత్వ రంగ పంపిణీ సంస్థలతో ఒప్పందాలను కలిగి ఉంది.

# స్టాక్ మార్కెట్ల చరిత్రలో మరో భారీ స్కాం..
## రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో రూ 15 లక్షల కోట్ల మోసం!




**ముంబై/బెంగళూరు :** బంగారం శుద్ధి, ఆభరణాల మార్కెట్‌లో దిగ్గజంగా పేరొందిన బెంగళూరుకు చెందిన రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. భారీ కుంభకోణానికి పాల్పడిందని క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ ఆరోపిస్తున్నది. దేశీయ స్టాక్ మార్కెట్లలో నమోదైన బడా కంపెనీల్లో ఒకటిగా వెలుగొందుతున్న ఈ సంస్థలో ఏకంగా రూ.15.15 లక్షల కోట్ల ఆర్థిక అవకతవకలు ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. కాగా, సెబీ దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన ఈ స్కామ్.. నిజమేనని తేలితే భారతీయ స్టాక్ మార్కెట్ల చరిత్రలో చోటుచేసుకున్న భారీ మోసాల్లో ఇది కూడా ఒకటి అవుతుంది.

**ఇదీ సంగతి..**

2024 మార్చిలో సెబీకి ఓ వాటాదారుడి నుంచి ఫిర్యాదు అందింది. రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ నుంచి గత కొన్నేండ్లుగా తప్పుడు ఆదాయ ప్రకటనలు వస్తున్నాయన్నది దాని సారాంశం. ఈ క్రమంలోనే సెబీ ఈ వ్యవహారంపై ప్రత్యేకంగా దర్యాప్తు, ఫోరెన్సిక్ ఆడిటింగ్‌లను నిర్వహించింది. ఇందులో భాగంగానే బుధవారం ఇందుకు సంబంధించి 109 పేజీల మధ్యంతర ఉత్తర్వును జారీ చేసింది. అందులో 2020–21 నుంచి 2024–25 మధ్య సంస్థ ప్రకటించిన ఆర్థిక వివరాలకు, వాస్తవ గణాంకాలకు భారీగా తేడాలున్నట్టు పేర్కొన్నది. కంపెనీ చూపిన ఏకీకృత ఆదాయాల్లో 97–99 శాతం విదేశాల నుంచే వచ్చినట్టున్నది. ఈ నేపథ్యంలోనే స్విట్జర్లాండ్‌లోని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అనుబంధ సంస్థ వాల్కంబీ పేరును ప్రస్తావించింది. అయితే ఆడిటర్లు ఈ సంస్థ ఆదాయం రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చెప్పినట్టుగా లేదని గుర్తించారని సెబీ స్పష్టం చేసింది. ఇక 2020–21, 2024–25 మధ్య రూ.15.18 లక్షల కోట్ల ఏకీకృత ఆదాయాన్ని రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రకటించింది. ఇందులో రూ.15,15,385 కోట్లు (99.8 శాతం) వాల్కంబీ వంటి విదేశీ అనుబంధ సంస్థల నుంచే పొందినట్టు పేర్కొన్నది. కానీ సెబీ దర్యాప్తులో అది అవాస్తవం అని తేలింది. ఇదిలావుంటే రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ చైర్మన్, ఎండీ రాజేశ్ మెహెతా.. సెబీ రిజిస్టర్డ్ బ్రోకరైన అఫ్లూయెన్స్ షేర్స్ అండ్ స్టాక్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా జరిపిన లావాదేవీలూ ఉత్తవేనని తెలుస్తున్నది. అఫ్లూయెన్స్ ద్వారా మెహెతా.. రూ.11,487 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను అమ్మారని, అలాగే రూ.11,488 కోట్ల విలువైన గోల్డ్ డెరివేటివ్‌లను కొన్నారని చూపించారు. అయితే ఈ క్రయవిక్రయాలను అఫ్లూయెన్స్ ఖండించింది. సెబీ దర్యాప్తు అధికారులకు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ అసలు తమ కస్టమరే కాదని అఫ్లూయెన్స్ తెలిపింది. కాగా, ఈ దర్యాప్తులో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ తమకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని సెబీ అంటున్నది. కస్టమర్ల పూర్తి రికార్డులు, వ్యాపారుల వివరాలు, అనుబంధ సంస్థల ఆర్థిక స్టేట్‌మెంట్ల వంటి కీలక డాక్యుమెంట్లను ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నది. మరోవైపు సెక్యూరిటీ మార్కెట్లలో లావాదేవీలకు మెహెతాను అనుమతించవద్దని సెబీ ఆదేశించింది. అలాగే తమ దర్యాప్తునకు సహకరించాలని, కోరిన పత్రాలను అందజేయాలని కూడా సూచించింది.

రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కుంభకోణం ఆరోపణలతో గురువారం ట్రేడింగ్‌లో ఆ సంస్థ షేర్లు భారీగా నష్టపోయాయి. మదుపర్లు ఒక్కసారిగా అమ్మకాలకు దిగడంతో ఏకంగా 5 శాతం క్షీణించి లోయర్ సర్క్యూట్ లిమిట్‌ను తాకాయి. మార్కెట్ ముగిసే సమయానికి బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో 4.99 శాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్ఈలో రూ.104.65 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.103.92 వద్ద ముగిశాయి. దీంతో సంస్థ మార్కెట్ విలువ ఈ ఒక్కరోజే రూ.162.38 కోట్లు ఆవిరైపోయి రూ.3,089.90 కోట్లకు పరిమితమైంది. మరోవైపు ఈ దెబ్బకు ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం, దేశీయ అతిపెద్ద సంస్థాగత మదుపరి ఎల్ఐసీ షేర్లూ పడిపోయాయి. ఈ ఏడాది మార్చినాటికి రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో ఎల్ఐసీ వాటా 10.80 శాతంగా ఉన్నది. నిజానికి మూడేండ్ల క్రిందటి నుంచే విదేశీ సంస్థాగత మదుపర్లు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్‌లో వాటాలను తగ్గించుకుంటూపోతున్నారు. 2023 మార్చిలో 17.60 శాతంగా ఉంటే, 2026 మార్చిలో 14.26 శాతానికి వాటాలు తగ్గాయి. కానీ ఎల్ఐసీ మాత్రం అలాగే ఉంచుతూ వస్తున్నది. నష్టాలు వాటిల్లుతున్నా ఉపసంహరణలకు మాత్రం వెళ్లకపోవడం గమనార్హం. ఈ ఏడాది ఆరంభంలో కంపెనీలో ఎల్ఐసీ వాటా విలువ రూ.637 కోట్లుగా ఉంటే.. ఇప్పుడది దాదాపు రూ.347 కోట్లే మరి. ఈ క్రమంలోనే గురువారం కంపెనీ షేర్ వాల్యూ ఎన్ఎస్ఈలో 0.84 శాతం తగ్గి రూ.399.50 వద్ద నిలిచింది. బీఎస్ఈలో 0.97 శాతం నష్టంతో రూ.398. 50గా ఉన్నది.

**ఎవరీ రాజేశ్ మెహెతా..?**

రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న రాజేశ్ మెహెతా 1964, జూన్ 20న బెంగళూరులో జన్మించారు. చిన్నతనం నుంచే తండ్రి నగల వ్యాపారంపై ఆసక్తి పెంచుకున్న మెహెతా.. పెద్దయ్యాక ఆ దిశగానే అడుగులు వేశారు. సోదరుడు ప్రశాంత్‌తో కలిసి రూ.1,200 రుణంతో ఓ వెండి నగల సంస్థను ప్రారంభించారు. తొలుత దక్షిణ భారతంలో విస్తరించి, ఆ తర్వాత గుజరాత్, ముంబై వంటి మార్కెట్లలోకీ ప్రవేశించారు. ఈ క్రమంలోనే ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్ రిఫైనర్లుగా, ఆభరణాల ఎగుమతిదారులుగా ఎదిగారు. ఇక 1995లో రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ లిమిటెడ్ దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ప్రవేశించింది. రూ.100 కోట్లకుపైగా నిధులను సమీకరించి.. రిఫైనింగ్, తయారీ, రిటైలింగ్ రంగాల్లో సంస్థ బలపడింది. 2015లో స్విట్జర్లాండ్‌కు చెందిన బంగారం, తదితర అతి విలువైన లోహాల రిఫైనరీ సంస్థ వాల్కంబీని రూ.3,831.6 కోట్ల (400 మిలియన్ డాలర్లు)కు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ కొన్నది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లోనూ విస్తరించింది.

**తప్పు చేయలేదు రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్**

సెబీ ఆరోపణలను రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్ ఖండించింది. తాము ప్రకటించిన అన్ని ఆర్థిక వివరాలు సరైనవేనని, వాటిని ఎక్కువగా చూపలేదని స్పష్టం చేసింది. సమాచారం లోపం వల్లే సెబీకి కంపెనీకి మధ్య ఈ గందరగోళం నెలకొన్నదన్నది. అన్నింటిపైనా సెబీకి స్పష్టత ఇచ్చే పనిలోనే ఉన్నామన్న రాజేశ్ ఎక్స్‌పోర్ట్స్.. కోరిన, కావాల్సిన డాక్యుమెంట్లను అందిస్తున్నామని వెల్లడించింది. ఓ ప్రముఖ జాతీయ వార్తా చానెల్‌తో కంపెనీ సీఎండీ రాజేశ్ మెహెతా మాట్లాడుతూ.. 'ఆదాయం, స్థూల లాభం విషయంలో సెబీ దర్యాప్తు అధికారులు తికమకపడ్డారు. రూ.15.15 లక్షల కోట్లు మేము పేర్కొన్న ఐదేండ్లలో ఆర్జించిన అసలు ఆదాయమే. అలాగే అఫ్లూయెన్స్‌తో జరిపిన లావాదేవీలూ నిజమే. ఈ సమాచారాన్ని సెబీకి అందజేశాం. కాబట్టి ఆర్థిక అవకతవకలకు అవకాశమే లేదు. సెబీకి ఉన్న అన్ని సందేహాలను తీర్చుతాం' అన్నారు.

# ఆసీస్‌పై సిరీస్ విజయం.. పాక్ క్రికెటర్‌కు బంపరాఫర్!



ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్ విజయంతో పాకిస్తాన్ జట్టు జోష్‌లో ఉంది. అయితే సిరీస్ విజయంలో కీలకపాత్ర పోషించిన ఆ జట్టు ఆల్‌రౌండర్ షాదాబ్‌ఖాన్‌ను అదృష్టం తలుపుతట్టింది. ఈ ఏడాది ఆగస్టులో ప్రారంభం కానున్న యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్) తొలి ఎడిషన్‌లో షాదాబ్ ఖాన్ పాల్గొననున్నట్లు తెలుస్తోంది. తద్వారా యూరోప్ టీ20 క్రికెట్ లీగ్‌లో ఆడనున్న తొలి పాక్ క్రికెటర్‌గా షాదాబ్ ఖాన్ నిలవనున్నాడు. ఇక ఈటీపీఎల్ టోర్నీలో షాదాబ్ ఖాన్ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ రాకర్స్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు. కాగా ఈ ఎడిన్‌బర్గ్ క్యాసిల్ ఫ్రాంచైజీని మాజీ న్యూజిలాండ్ క్రికెటర్లు కైల్‌మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్‌లు సొంతం చేసుకున్నారు. ఈ జట్టుకు మిచెల్ సాంట్నర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు. టామ్ బ్రూస్, టామ్ కరన్, జేజే స్మట్స్, ఆండ్రీ గౌస్‌తో కలిసి షాదాబ్ ఖాన్ ఆడనున్నాడు. కాగా ఎడిన్‌బర్గ్ మంచి ధరకే షాదాబ్‌తో ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. టీ20 క్రికెట్‌లో ఈ పాకిస్తాన్ క్రికెటర్‌కు మంచి డిమాండ్ ఉంది. పాకిస్తాన్ సూపర్‌లీగ్‌లో (పీఎస్ఎల్) ఇస్లామాబాద్ యునైటెడ్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షాదాబ్ ఆ జట్టుకు మూడు పీఎస్ఎల్ టైటిల్స్ అందించడం విశేషం. పీఎస్ఎల్, బీబీఎల్, సీపీఎల్, బీపీఎల్, హండ్రెడ్ టోర్నీ కలిపి 350కి పైగా మ్యాచ్‌లాడిన షాదాబ్‌ఖాన్ 3,915 పరుగులు సాధించాడు. పాకిస్తాన్ తరఫున 124 టీ20ల్లో 1009 పరుగులు చేయడంతో పాటు 123 వికెట్లు పడగొట్టాడు. యూరోప్‌లో క్రికెట్‌ను ప్రోత్సహించే దిశగా స్కాట్లాండ్, ఐర్లాండ్, నెదర్లాండ్స్‌లోని స్థానిక క్రికెటర్లకు అవకాశాలు ఇచ్చేందుకు యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్ పేరిట కొత్త టోర్నీని తీసుకొచ్చింది. యూరోపియన్ టీ20 ప్రీమియర్ లీగ్‌కు బాలీవుడ్ నటుడు అభిషేక్ బచ్చన్ కో–ఓనర్‌గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. ఈ లీగ్‌లో చాలా మంది మాజీ క్రికెటర్లు, ప్రస్తుత క్రికెటర్లు కలిపి ఆయా ఫ్రాంచైజీలను కొనుగోలు చేశారు. కైల్ మిల్స్, నాథన్ మెక్‌కల్లమ్ (ఎడిన్‌బర్గ్ క్యాసిల్), రాహుల్ ద్రవిడ్ (డబ్లిన్ గార్డియన్స్), గ్లెన్ మ్యాక్స్‌వెల్ (ఐరిష్ వోల్వ్స్), స్టీవ్ వా (ఆమ్‌స్టర్‌డామ్ ఫ్లేమ్స్), జాంటీ రోడ్స్, ఫాఫ్ డుప్లెసిస్, హెన్రిచ్ క్లాసెన్ (రోటర్‌డామ్ డాకర్స్)కు ఓనర్లుగా ఉన్నారు. ఈటీపీఎల్–2026 టోర్నీ ఆగస్టు–సెప్టెంబర్ నెలల్లో ఐర్లాండ్, స్కాట్లాండ్, నెదర్లాండ్స్ వేదికగా జరగనుంది.

### 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను ఓడించిన ప్రజ్ఞానంద




**ఓస్లో:** నార్వే చెస్ టోర్నీలో భారతీయ ప్లేయర్ ఆర్ ప్రజ్ఞానంద దూసుకెళ్తున్నాడు. ఆ టోర్నీలో ప్రస్తుతం అతను రెండో స్థానంలో నిలిచాడు. అయితే వరల్డ్ చాంపియన్, మరో భారత ఆటగాడు డీ గుకేశ్‌పై అద్భుతమైన విజయాన్ని ప్రజ్ఞానంద నమోదు చేశాడు. కీలకమైన మ్యాచ్‌లో కేవలం 34 ఎత్తుల్లోనే గుకేశ్‌ను మట్టికరిపించాడు. రెండు రో?జుల క్రితమే గుకేశ్ తన 20వ పుట్టిన రోజు జరుపుకున్నాడు. అయితే ఈ విక్టరీ ప్రజ్ఞానందకు ప్రతీకార విజయం అవుతుంది. ఈ టోర్నీలోనే నాలుగవ రౌండ్‌లో గుకేశ్ చేతిలో ప్రజ్ఞానంద ఓడిపోయారు. గుకేశ్‌పై గెలుపుతో టైటిల్ రేసుకు ప్రజ్ఞానంద చేరువయ్యారు. వరుసగా మూడు విక్టరీలతో మళ్లీ ఊపందుకున్నాడు. మూడు రోజుల క్రితం వెనుకబడ్డ నేను ఇప్పుడు టైటిల్ రేసులో ఉన్నట్లు ప్రజ్ఞానంద తెలిపారు. గత ఏడాది నార్వే చెస్ టోర్నీలో గుకేశ్, కార్ల్‌సన్ మధ్య తీవ్ర పోటీ ఉండే. అయితే ఈ ఏడాది కార్ల్‌సన్ పెద్దగా పర్ఫార్మ్ చేయలేకపోయాడు. గుకేశ్‌కు 8 పాయింట్లు ఉన్నాయి. పాయింట్ల పట్టికలో వెస్లే అగ్రస్థానంలో ఉన్నాడు. అతను 15.5 పాయింట్లతో దూసుకెళు_న్నాడు. ప్రజ్ఞానంద 15 పాయింట్లతో టైట్ ఫైట్ ఇస్తున్నాడు. ఇక మూడవ స్థానంలో 14.5 పాయింట్లతో అలిరెజా ఫిరోజా ఉన్నారు.

## స్పోర్ట్స్

### శ్రీలంక జావెలిన్ త్రోయర్ రమేశ్ పథిరగే స్టన్నింగ్ షో




**రోమ్:** శ్రీలంక అథ్లెట్, జావెలిన్ త్రోయర్ రుమేశ్ పథిరగే స్టన్నింగ్ రికార్డు క్రియేట్ చేశాడు. రోమ్‌లో జరిగిన వాండా డైమండ్ లీగ్‌లో అగ్రస్థానంలో నిలిచాడు. అతను జావెలిన్‌ను 92.62 మీట్ల దూరం విసిరాడు. అయితే ఆసియా త్రోయర్లలో ఇప్పుడు రమేశ్ రెండో స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ అథ్లెట్ అర్షద్ నదీమ్, భారత త్రోయర్ నీరజ్ చోప్రా మధ్యలో లంక అథ్లెట్ చేరాడు. 2024 ఒలింపిక్ ఫైనల్ తర్వాత పథిరగే తొలిసారి ఉత్తమ ప్రదర్శన ఇచ్చాడు. రెండు సార్లు వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన ఆండర్సన్ పీటర్స్ డైమండ్ లీగ్‌లో జావెలిన్‌ను కేవలం 83.91 మీటర్ల దూరం మాత్రమే విసిరాడు. ఇక ప్రపంచ పోటీల్లో కాంస్య పతకం గెలిచిన కుర్టిస్ థాంప్సన్ ఈసారి జావెలిన్‌ను 83.89 మీటర్ల దూరం విసిరి మూడవ స్థానంలో నిలిచాడు. శ్రీలంక క్రీడాకారుడు తన తొలి ప్రయత్నంలో జావెలిన్‌ను 84.49 మీటర్ల దూరం విసిరాడు. ఇక తన రెండో ప్రయత్నంలో జావెలిన్ ను 90 మీటర్లు దాటించాడు. ఈ క్రమంలో అతను జావెలిన్‌ను 90 మీటర్ల దూరం విసిరిన ఆసియా వ్యక్తిగా రికార్డు క్రియేట్ చేశాడు. గతంలో వాడా డైమండ్ లీగ్‌లో 20 ఏళ్ల క్రితం ఆండ్రియాస్ థార్కిడ్ సన్ నమోదు చేసిన 90.34 మీటర్ల రికార్డును రుమేశ్ దాటేశాడు.అయితే ఆ రికార్డును బ్రేక్ చేస్తూ లంక అథ్లెట్ తన జావెలిన్‌ను 92.62 మీటర్ల దూరం విసిరాడు. తాజా ఫీట్‌తో లంక అథ్లెట్ తన ఖాతాలో కొత్త రికార్డు వేసుకున్నాడు. జావెలిన్‌ను 90 మీటర్ల మార్క్ దాటించిన నాలుగవ ఆసియా క్రీడాకారుడిగా నిలిచాడు. గతంలో చైనీస్ తైపియి అథ్లెట్ చెంగ్ చావో సున్(91.36), నీరజ్ చోప్రా(90.23), ఒలింపిక్ చాంపియన్ అర్షద్ నదీమ్ ఉన్నారు.



# 100 కథలు రిజెక్ట్.. ఎట్టకేలకు కొత్త సినిమాను లైన్‌లో పెట్టిన వైష్ణవ్ తేజ్!

'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. ముఖ్యంగా ఆదికేశవ ఇచ్చిన దెబ్బ వైష్ణవ్ మీదా చాలా పడింది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి

# బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సునామీ.. తొలిరోజే రూ. 135 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్!




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వచ్చిన మోస్ట్ అవేటెడ్ రా అండ్ రస్టిక్ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద తొలిరోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. గురువారం ప్రపంచవ్యాప్తంగా అత్యంత భారీ స్థాయిలో విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే ఏకంగా రూ. 135.36 కోట్ల గ్రాస్ వసూలు చేసి సరికొత్త రికార్డులను సృష్టించినట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ అద్భుతమైన ఓపెనింగ్స్‌తో భారతీయ చిత్ర పరిశ్రమలో సరికొత్త సంచలనం సృష్టించింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ చిత్రం ఇండియాలో గురువారం నాడు సుమారు రూ. 51 కోట్ల నెట్ కలెక్షన్స్ సాధించగా, బుధవారం నాటి పెయిడ్ ప్రివ్యూల ద్వారా మరో రూ. 18.50 కోట్లు రాబట్టింది. దీనితో మొత్తంగా ఇండియా నెట్ కలెక్షన్ రూ. 69.50 కోట్లకు చేరింది. ఇక ఇండియా గ్రాస్ కలెక్షన్ దాదాపు రూ. 82.49 కోట్లుగా నమోదు కాగా, ఓవర్సీస్ గ్రాస్ సుమారు రూ. 30 కోట్లుగా ఉంది. మరోవైపు వర్కింగ్ డే అయినప్పటికీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోని థియేటర్లలో దాదాపు 68 శాతం ఆక్యుపెన్సీతో ప్రేక్షకులు థియేటర్లకు బారులు తీరారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, జియో స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటించగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బొమన్ ఇరానీ, జగపతి బాబు, దివ్యేందు ముఖ్య పాత్రలు పోషించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన అద్భుతమైన సంగీతం, రత్నవేలు సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రామ్ చరణ్ అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు కూడా ఈ చిత్రానికి బ్రహ్మరథం పడుతుండటంతో, వీకెండ్ ముగిసే సరికి ఈ కలెక్షన్ల జోరు మరిన్ని రికార్డులను తిరగరాయడం ఖాయమని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం.. టీజర్ రిలీజ్



టాలీవుడ్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్ర చేస్తున్న సినిమా 'ద ఇండియన్ స్టోరీ'. మన దేశంలో పురుగు మందుల వల్ల ఎలాంటి నష్టాలు జరుగుతున్నాయే అంశం ఆధారంగా ఈ మూవీ తీశారు. ఇందులో కాజల్.. న్యాయవాదిగా కనిపించనుంది. కోర్ట్ రూమ్ డ్రామాగా దీన్ని తెరకెక్కించారు. వచ్చే నెల 24న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే ఇప్పుడు టీజర్ రిలీజ్ చేశారు. అయితే సినిమాలోని విజువల్స్ ఏం చూపించకుండా కాన్సెప్ట్ ఏం ఉండబోతుందనే స్లైడ్స్ మాత్రమే వేశారు. 'మనం ఆహారాన్ని కాదు విషాన్ని పండిస్తున్నాం', '50 వేలకు పైగా మెట్రిక్ టన్నుల పురుగు మందులు వాడుతున్నాం', '20 కోట్ల మంది ప్రజలు వీటి బారిన పడ్డారు', 'ప్రతి మూడు కుటుంబాల్లో ఒకటి క్యాన్సర్‌తో పోరాడుతోంది', 'ప్రతి నిమిషానికి ఒకరిద్దరు చనిపోతున్నారు', 'ప్రతి ఏడాది 10 లక్షల మందికి పైగా చనిపోతున్నారు', ఇదే 'ద ఇండియా స్టోరీ' అని చూపించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శివాజీ టీషర్ట్ వేసుకుని చిక్కుల్లో పడ్డ రితేష్ దేశ్‌ముఖ్.. నెటిజన్ల ఆగ్రహంతో క్షమాపణలు!



బాలీవుడ్ ప్రముఖ నటుడు రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ఉన్న టీషర్ట్ వేసుకోవడం వల్ల తలెత్తిన వివాదంపై సోషల్ మీడియా వేదికగా బహిరంగ క్షమాపణలు చెప్పారు. ఇటీవల రితేష్ దేశ్‌ముఖ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ ముఖచిత్రం ముద్రించి ఉన్న ఒక టీషర్ట్‌ను ధరించగా, దానికి సంబంధించిన ఫోటోలు మరియు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే దీనిపై శివాజీ మహారాజ్ అనుచరులు, మరాఠా సంఘాలు, నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. శివాజీ మహారాజ్ వంటి మహోన్నత వ్యక్తి చిత్రాన్ని టీషర్ట్‌లపై ముద్రించి ధరించడం ఆయనను అవమానించడమేనని, ఇది మరాఠా ప్రజల సెంటిమెంట్లను దెబ్బతీసిందని వారు మండిపడ్డారు. ఈ వివాదం రోజురోజుకూ ముదరడంతో నటుడు రితేష్ దేశ్‌ముఖ్ వెంటనే స్పందించి, తన వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే క్షమించాలని కోరారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ అంటే తనకు ఎనలేని గౌరవమని, ఆయన ఎప్పుడూ తన గుండెల్లోనే ఉంటారని రితేష్ పేర్కొన్నారు. ఆ టీషర్ట్ వేసుకోవడం వెనుక ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశం తనకు లేదని, కేవలం తనకున్న అభిమానాన్ని చాటుకోవడానికే అలా చేశానని ఆయన వివరించారు. అయినప్పటికీ దీని వల్ల శివాజీ మహారాజ్ ప్రేమికులు మరియు అనుచరుల మనోభావాలు దెబ్బతిన్నాయని తనకు తెలిసిందని, అందుకే తాను హృదయపూర్వకంగా క్షమాపణలు చెబుతున్నానని రితేష్ మరాఠీ, హిందీ భాషల్లో ఒక సుదీర్ఘమైన నోట్‌ను విడుదల చేశారు.




# నిర్మాతగా మారిన నాగచైతన్య..

## నాగార్జున క్లాప్‌తో గ్రాండ్‌గా ప్రారంభమైన 'దూత 2'

అక్కినేని అభిమానులకు మరియు ఓటీటీ ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో సంచలన విజయం సాధించిన సూపర్ నేచురల్ సస్పెన్స్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ 'దూత' సీక్వెల్ అధికారికంగా ప్రారంభమైంది. 'దూత సీజన్ 2' పూజా కార్యక్రమాలు అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ క్రేజీ సీక్వెల్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమానికి కింగ్ అక్కినేని నాగార్జున ముఖ్య అతిథిగా విచ్చేసి, ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టి చిత్ర యూనిట్ మొత్తానికి తన ప్రత్యేక ఆశీస్సులు అందజేశారు. ఈ సిరీస్‌తో అక్కినేని నాగచైతన్య కెరీర్‌లో ఒక మైల్‌స్టోన్ చాప్టర్ మొదలైంది. కేవలం హీరోగానే కాకుండా, ఈ 'దూత 2' సిరీస్ ద్వారా ఆయన నిర్మాతగా సరికొత్త అవతారమెత్తారు. అన్నపూర్ణ స్టూడియోస్ మరియు నార్త్ స్టార్ ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత శరత్ మరార్‌లతో కలిసి చైతన్య స్వయంగా ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుండటం విశేషం. ఈ సందర్భంగా ట్విట్టర్ వేదికగా నాగచైతన్య స్పందిస్తూ, దూత సెకండ్ చాప్టర్‌లో అడుగుపెట్టడం, అలాగే నిర్మాతగా తన మొదటి అడుగు పడటం చాలా సంతోషంగా ఉందని, ఇదొక శుభపరిణామమని, ఇకపై మరింత మ్యాజిక్ క్రియేట్ అవ్వబోతోందంటూ ఎమోషనల్ పోస్ట్ చేశారు. మొదటి సీజన్‌ను మైండ్ బ్లోయింగ్ ట్విస్టులతో అద్భుతంగా తెరకెక్కించిన టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె. కుమార్ ఈ రెండో సీజన్‌ను కూడా దర్శకత్వం వహిస్తున్నాడు. మొదటి సీజన్‌లో కీలక పాత్రలు పోషించిన మలయాళ నటి పార్వతి తిరువోతు, తమిళ నటి ప్రియా భవానీ శంకర్ ఈ సీక్వెల్‌లోనూ నటిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు ఇషాన్ ఛాబ్రా సంగీతం అందిస్తుండగా, ముఖేష్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అలాగే పద్మాకర్, ప్రవళ్య, అనుష పుంజాల తదితరులు ఈ ప్రాజెక్ట్ నిర్మాణ పర్యవేక్షణలో భాగస్వాములుగా ఉన్నారు.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PUBLICATIONS. AT M/S SMIL YS ONLINE H.NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500 O70 AND PUBLISHED AT VIPLAV MEDIA PUBLICATIONS. H.NO : 18-7-496 KANDIKAL GATE, UPPUGUDA, HYDERABAD, TELANGANA - 500 053. CEO & CHIEF EDITOR VANGA NAGARAJ REDDY (RAJU), EDITOR VANGA VIPLAV TEJA. PRGI : TGBIL/26/A2289. PHONE NO: +9184990 94183, +9193945 17061